57377
57378

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

నవంబర్ 15, 2009



దేశదేశాల్లో పెళ్ళివేడుకలు



హ్యాపీ బర్త్‌డే

(2009 నవంబర్ 15 నుంచి
2009 నవంబర్ 21 వరకు)

కె. మణిదీప్
2సం॥, నవంబర్-16
సంధ్యారాణి-రామకృష్ణ
వెదుళ్ల చెరువు-ఖమ్మం

చింటు
3సం॥, నవంబర్-17
సుమిత్ర-రమణ
విశాఖపట్నం

షహిల్ షరీఫ్
5సం॥, నవంబర్-21
హరీన-అబ్దుల్ షరీఫ్
విశాఖపట్నం

చరణ్ తేజ
3సం॥, నవంబర్-2006
రేణుక-శేఖర్
బోడవారిపల్లి-చిత్తూరు

కె. విశ్వనాథ్
9సం॥, నవంబర్-15
ప్రసన్నలక్ష్మి-దిలీప్‌కుమార్
పెడన-కృష్ణా

డి. శివదుర్గా ప్రసాద్
7సం॥, నవంబర్-19
రాజేశ్వరి-రాజయ్య
డోర్నకల్-వరంగల్

ఎల్. సుచిత్‌కుమార్
నవంబర్
మణెమ్మ-తిరుపతిగౌడ్
దౌల్తాబాద్-మెదక్

ఆర్. కార్తీక్
4సం॥, నవంబర్-15
అరుణ-భాస్కర్
పండితాపురం-ఖమ్మం

సిహెచ్. లాడ్‌సన్
3సం॥, నవంబర్-16
శాంతి-రమేష్
కస్తూరిబాయిపేట-విజయవాడ

ఆర్.రాహుల్
6సం॥, నవంబర్-2003
శ్యామల-తిరుపతి
ధర్మారం-కరీంనగర్

సాయి ముఖేష్
నవంబర్
సుగుణకుమారి-శంభుప్రసాద్
తాడిపత్రి

కె. లక్కి
1సం॥, నవంబర్-2008
రాజమణి-రాజమల్లు
ధర్మారం-కరీంనగర్

కె. తేజదీప్
10సం॥,
నవంబర్-2009

మనలో మాట

భాషావేశాలు

మరాఠీ మాత, తెలుగుతల్లి, హిందీ చెల్లి ఒక చోట చేరారు. సాధారణంగా ఈ ముగ్గురూ కలిశారంటే భాషాభేదాలు లేకుండా సంభాషణ గలగలా పారుతుంది. బిలబిలా పరిగెడుతుంది. ఈసారి మాత్రం వారిలో ఆ జోరు, హుషారు లేదు. ఎవరికి వారు దిగాలుగా మౌనంగా వున్నారు. 'ఇలా జరిగిందేంటి?' అన్న బాధ వారిలో స్పష్టంగా కనిపిస్తోంది.

కాసేపటికి మరాఠీమాత లేచి హిందీచెల్లి చేతులు పట్టుకొని "మరాఠీలోకాక, హిందీలో ప్రమాణ స్వీకారం చేసినందుకు ఓ ప్రజాప్రతినిధికి జరిగిన పరాభవం నన్ను కలచివేస్తోంది. కేవలం ఈ కారణంగా ఓ ఎమ్మెల్యేపై చెయ్యి చేసుకోవడం, దూషించడం, అవమానకరంగా మాట్లాడ్డం తప్పే. వారి తరపున అడుగుతున్నాను. క్షమించగలవా చెల్లీ" అని అభ్యర్థించింది.

"పెడిగుద్దులకు భాషేముంది తల్లీ? బాధ మిగులుతుందిగానీ... టీవీల్లో చూశావుగా రోజంతా అదే దృశ్యం పదేపదే చూపించారు. పైగా మరాఠాల దెబ్బకు హిందీవాలా రా అని హెడ్డింగులు. పరిపాలన అంతా ఇంగ్లీషులో జరిగినా ఇబ్బంది లేదుగానీ మరో దేశభాషలో ప్రమాణ స్వీకారం చేస్తే తప్పొచ్చిందీ. జరగాల్సిన అవమానం జరిగాక... అమాయకంగా వచ్చి క్షమాపణలు కోరితే సరా?" అంది హిందీ చెల్లి నిష్ఠూరంగా.

"ఆగండాగండి! ఆవేశపడకండి!! ఆ మానవులు చేసిందే మనమూ చేస్తే ఎలా? 80 ల్లోనే శ్రీశ్రీ ఏమన్నాడో గుర్తుతెచ్చుకోండి! 'పదవీ వ్యామోహాలు / కులమత భేదాలు/ భాషా ద్వేషాలు/ చెలరేగె నేడు' అన్నాడు కదా. ఆయనకేదో భవిష్యదర్శనమైనట్టు సరిగ్గా చెప్పాడనిపిస్తోంది నాకు. పదవీ వ్యామోహంలోనే ఇవన్నీ జరుగుతున్నాయ్. మీరది విస్మరించి భాష చుట్టూ పరిభ్రమిస్తున్నారు. కాస్త నే చెప్పిన కోణంలో ఆలోచించండి" అంది తెలుగుతల్లి.

"ఔను సుమీ! ఇప్పటి వరకు నాకది తట్టనేలేదు. భాషాద్వేషాలు సృష్టించి తామే పెద్ద వీర శైవికులమనిపించుకోవాలన్నది వీరి పన్నాగంగా కనిపిస్తోంది" అంది మరాఠీ మాత.

"మరి! హిందీ చిత్ర పరిశ్రమ వున్నది ముంబైలోనే. దాన్ని ఏలుతోంది మాఫియా ముఠాలే. అవిచ్చిన కోట్లాది రూపాయలు తీసుకునేటప్పుడు భాష గుర్తు రాదు. అంబానీల అడుగులకు మడుగులొత్తినప్పుడు భాష అడ్డురాదు. పరాయి రాష్ట్రాల వాళ్లు బతుకుదెరువుకోసం ముంబై వచ్చి చిన్నాచితకా పనులు చేసుకుంటుంటే మటుకు భాష గుర్తొస్తుంది. భౌతిక దాడులకు తెగబడతారు. పూర్వం ఎమ్మెఫ్ హుస్సేన్ మీద దౌర్జన్యం చేశారు. ఫైర్ సినిమా తగలబెట్టారు. క్రికెట్ పిచ్‌లు తవ్విపోశారు. ఇదీ వారి పూర్వాశ్రమ చరిత. భాష ఒక్కటే కాదు మరో మతాన్ని కూడా వీరు సహించరు. ఇప్పుడు ఒకేమతం వారైనా వేరే భాష మాట్లాడేవారి చర్మం కూడా వలిచేస్తాం. తందూరిలో కాల్చుకు తినేస్తాం అంటూ బయల్దేరారు. మొన్నటిదాకా ఎడమొహం పెడమొహంగా వున్న అబ్బాయి బాబాయిలు ఇప్పుడు ఏకమయ్యారు. దురభిమానాన్ని, అసహనాన్ని చాటుకోవడంలో ఒకరినుంచి మరొకరు పోటీ పడ్తున్నారు" అంది ఆవేశంగా తెలుగుతల్లి.

"అందుకే తల్లీ! ఆ నీచనికృష్ట సంస్కృతే వద్దంటోంది. భాషావేశాలు...భాషా దురభిమానాలు మానాలి. పరాయి భాషను గౌరవించాలి. భాష పుట్టింది భావ వ్యక్తీకరణకేనని గుర్తుంచుకోవాలి. లేదంటే చరిత్రహీనులుగా మిగిలిపోతారు. నా జాతే గొప్పదని విర్రవీగిన హిట్లర్‌కు ఏగతి పట్టిందో తెలుసుగా. గతం నెమరేసుకొంటూ..." ముగ్గురూ ఎవరి రాష్ట్రాలకు వారు పయనమయ్యారు. ★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
సమ్‌థింగ్ స్పెషల్	...	8
క్రైమ్ కథ	...	9
విజ్ఞాన వీచిక	...	10
తెల్సా	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
ఆరోగ్యం	...	17
చూద్దామా	....	18
నవ్వుల్ పువ్వుల్	...	22
రుచి	...	23
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

స్నేహదర్పణం మార్గదర్శనం



వికాసం ... 7

...సమయమేదీ!

కథ ... 20

ఇట్లు
మీ ముద్దుల కూతురు



ఆకట్టుకున్న 'నంది' కథ

నవంబర్ 1, 2009 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ నవనైపుణ్యాలకు 'నంది' పురస్కారాలు చదివిన తర్వాత మన తెలుగు సినిమా గుర్తింపుకు ప్రతి ఏటా అందించే నంది అవార్డులకు ఉత్తమ చిత్రంగా 'గమ్యం' ఎంపికకావడం, రాధాకృష్ణ నేర్పరితనానికి నిదర్శనంగా చెప్పొచ్చు. వినాయకుడు ఉత్తమ ద్వితీయ చిత్రంగా, పరుగు చిత్రం తృతీయ చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయం. అవార్డు చిత్రమెలా ఉండాలి, ఎంపిక ఎలా జరుగుతుంది, నంది అంటే ఏమిటో విపులంగా తెలుసుకున్నాం. 1964 నుండి నంది అవార్డుల క్రమం ఎలా ఉందో అర్థమైంది. రెగ్యులర్ సినిమాలకు కాకుండా ప్రతిభను ప్రోత్సహించే సంకల్పంతో మేకప్, కాస్ట్యూమ్స్, సెట్ వంటి సాంకేతిక శాఖలకు అవార్డు దక్కడం, అగ్రహీరోల చిత్రాలు కాకుండా చిన్న హీరోల చిత్రాలకు నంది అవార్డులు దక్కడం కమిటీ పనితీరుకు అద్దం పడుతుంది. మంచి కవర్‌స్టోరీ అందించిన ప్రజాశక్తి ఆదివారం వ్యాసకర్త పెండ్యాల మురళికి అభినందనలు.

కామిడి సతీష్ రెడ్డి,పరకాల,
వరంగల్ జిల్లా.

ఉత్తరాంధ్ర విశేషాలు ఊరించాయ్

1-11-09 ఆదివారం స్నేహలో "ఉత్తరాంధ్రలో శిల్పకళా విశేషాలు" వ్యాసం బాగుంది. ఉత్తరాంధ్ర జమిందార్లు - దేవాలయాలు - పాత ప్రబోధలు తెలిపారు. అయితే ఈ ప్రాంతాన్ని కళింగ దేశమంటారు అన్న విషయం క్లుప్తంగా ఉంది. నాటి కోటలు, దేవాలయాలు, బొమ్మలు లేవు. బొబ్బిలికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

ఆచార్య నూతి నారాయణ రావు,
గడ్డి అన్నారం, హైదరాబాదు.

ఆలోచింపచేసింది

నవంబర్ మొదటి వారం ప్రజాశక్తి లో 'కరివేపాకు' కథ చాలా బాగుంది. సామ్రాజ్యవాద సంస్కృతి మారుమూల గ్రామాలకు కడా ఎలా విస్తరిస్తుందో రచయిత గనారా చక్కగా వివరించాడు. అనేక ఏళ్లుగా కరివేపాకు చెట్టునే ఆధారం చేసుకుని జీవిస్తున్న రంగమ్మ షాపింగ్‌మాల్స్ వారిని ఎదుర్కొని తిరిగి తన చెట్టును దక్కించుకున్న విధం ఆలోచనాత్మకంగా ఉంది. సామ్రాజ్యవాద సంస్కృతిని ప్రతిఘటించడం తప్ప వేరే మార్గం లేదన్న సందేశం ఈ కథ ద్వారా సందేశంగా తెలుస్తుంది. రచయితకు అభినందనలు.

ఎన్.భీమార్జున్ రెడ్డి, నల్లగొండ.

మేల్కొలుపు

సరైన సమాజానికి, సరైన రష్యన్ నవల "యమకూపం" గురించి శాంతారావుగారు రాశారు. పెట్టుబడిదారీ విధానం, ఆర్థిక సంక్షోభం వల్ల మనిషి విలువలు తారుమారు అవుతున్న సమయంలో మానవ విలువలను గుర్తుకి తేవడంతో మాతో పాటు పార్టీ కార్యకర్తలకు మేల్కొలుపు అయింది. రచయిత పాత్రికేయుడుగా శిక్షణ పొంది అక్షరబద్ధం పెట్టిన విధం అనుసరించదగినది. శాంతారావుగారు పతితుల గురించి పరిశోధించి రాసింది నిజానికి నేను అర్థం చేసుకోలేకపోయాను. ఎందుకంటే అంతటి లోతైన విషయాలవి. తండ్రి చనిపోయినా, భర్త కుటుంబాన్ని వదిలి పారిపోయిన రంగమ్మ, ధైర్యంతో స్వతంత్రంగా జీవించిన మనిషి. కార్పొరేటు షాపువాళ్లకు వ్యతిరేకంగా పోరాటానికి దిగింది. రచయిత గనారా సాధారణ ప్రజలు కరివేపాకుని తీసిపారేయకండి. దానికీ చైతన్యం ఉంటుందని రుజువు చేశారు. కన్యాశుల్కాన్ని ఇప్పటి పరిస్థితులకు జోడించి కన్యాశుల్కంలోని సన్నివేశాలను చెప్పడం మనసుకు ఆనందం కలిగించింది. స్వేచ్ఛా ప్రతిమను ప్రపంచ అద్భుతంగా తయారు చేసిన బార్తోల్డి, ఇంజనీరు మార్సికోచిలిన్, పనివాళ్లు ప్రపంచ అద్భుత వ్యక్తులుగా చరిత్రలో నిలిచిపోయారు. పరోపకారం కథను చక్కగా చదివించగలిగారు. కానీ ఆఖరిలో సంఘర్ష్‌ను శ్వేత కలవడం రచయిత కలిపించినట్టుగా ఉందే గానీ , సహజంగా లేదు.

ఇలిపిల్ల సత్యనారాయణ,
భీమనవారిపేట, విజయవాడ.

అభినందనీయం

ఒకటవ తారీకు నాటి ఆదివారం అనుబంధంలో స్ఫూర్తిలో వివరించిన పుస్తకం యమకూపం గురించి ఇచ్చారు. అది చాలా బాగుంది. పిల్లలతో వేశ్యలను పోల్చడం ఆ పుస్తక రచయిత రెంటాల గోపాలకృష్ణ మహోన్నతిని తెలియజేస్తుంది. పిల్లలకు వచ్చే సీజనల్ వ్యాధులు- జాగ్రత్తలులో మంచి విషయాలు చెప్పారు. డెంగ్యూ, చికున్ గున్యా వస్తున్న ఈ సమయంలో ఇటువంటి విషయాలు చెప్పడం అభినందనీయం. తెలుసా మనసాలో వచ్చిన 'ఇవ్వడానికీ ధైర్యముండాలి!' శీర్షిక చాలా బాగుంది. అవయవాలను దానం చేసేందుకు స్ఫూర్తిదాయకంగా

ఉంది.

ఎన్. విజయ, వరంగల్.

మెప్పించాయి

క్రైమ్ కథలోని 'మూడు చుక్కలు' బాగుంది. నేరస్తుడు ఎవరైనా సరే తప్పించుకోలేడు. ఏదోవిధంగా పట్టుబడతాడని రచయిత తెలియజేశారు. అట్టమీది కథ నవ్వనైపుణ్యాలకు నంది పురస్కారం కబుర్లు బాగున్నాయి. కరివేపాకు కథ బాగుంది. పెట్టుబడిదారీ విషసంస్కృతిని ఎదిరించడం చాలా బాగుంది. ఉత్తరాంధ్ర శిల్పకళా విశేషాలు బాగున్నాయి. ఆ శిల్పాలు మమ్మల్ని ఎంతగానో మెప్పించాయి.

రఘు, విజయవాడ.

పిల్లదోమ మాట మంచిదే

జపాన్ సంవత్సర మొదటి కాపు పంట ఎర్ర ద్రాక్ష చూడ్డానికి బాగున్నాయి. అల్లిన్ మహారుచి అటు మహాఖరీదట. అందని ద్రాక్ష మరి పుల్లన అనుకుంటా. పిల్ల దోమ-ముసలిదోమ కథాకమామిషు బాగుంది. మండేలా సంతకం బాగుంది. నంది పురస్కారాల తీరుతెన్నుతలు వివరంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర శిల్పకళావిశేషాలు చిత్ర సమన్వయంగా ఉన్నాయి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

★

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పె షల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

5006-122

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: ☐☐☐☐☐☐

వి.వి. ఆర్ శాస్త్రి,
అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం
(ఎఐఇఐఎ) ఉపాధ్యక్షులు.

స్నేహదర్పణం మార్గదర్శనం

చదువొచ్చి పుస్తకాలు చదివే అలవాటున్న ప్రతి వ్యక్తికీ జీవితంలో ఏదో ఒక సమయంలో ఏదో ఒక పుస్తకం మొట్టమొదట సారి, అంతవరకూ చేయని విధంగా ప్రభావితం చేస్తుంది. ఆ పుస్తకంలో ఉన్న విషయాలకు సంబంధించి తనను తాను పరిశీలించుకుని జీవితంలో ఏదైనా మార్పులు చేయాలనిపిస్తే వాటికి ఉపక్రమించడం కూడా జరుగుతుంది.

అలాంటి సంఘటన నా జీవితంలో నేను కాలేజీలో చదువుతున్న రోజుల్లో జరిగింది. నాకు పుస్తకాలు, పత్రికలు చిన్నప్పటినుండి చదవడం అలవాటే. కానీ కాలేజీ రోజుల్లో నా చేతికి వచ్చిన ఆంగ్ల పుస్తకం 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ పీపుల్' అనే పుస్తకం. రచయిత అమెరికన్ సుప్రసిద్ధ డేల్ కార్నెగీ. ఆ పుస్తకం ఆయన రాసింది 1937లో. తను ఉద్యోగులకు, వ్యాపారులకు తరగతులు చెప్పేవాడు. విషయాలను ఎలా వివరించాలో, ఎదుటి వారి మెప్పు ఎలా పొందాలో, వారిని ఎలా ఆకర్షించాలో, వారి సహాయం ఎలా పొందాలో వంటివాటి గురించి ఆయన శిక్షణ ఇచ్చేవాడు. దానికి సంబంధించి ఏమైనా పుస్తకాలు ఉన్నాయా అని వెతికినప్పుడు అప్పటికి ఏమీ లేవని తెలుసుకుని తానే తన తరగతుల అనుభవం ఆధారంగా ఓ పుస్తకం రాయలానుకున్నాడు. అదే ఈ పుస్తకం.

నేను ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా అవసరం కొద్ది చదివినట్టు చదవలేదు. ఇంకా కాలేజీ చదువు పూర్తి కాలేదు. పుస్తకాలు చదివే అలవాటులో భాగంగానే చదివాను. కానీ చిన్నప్పటినుండి ఆరోగ్యం దృఢం కాదు గనుక నేను స్నేహితులు, తోటి పిల్లల మధ్య ఉండేవాణ్ని. నన్ను మిగతా వారు అంతగా పట్టించుకునే వారు కాదు. సహజంగా కాస్త అంతర్ముఖుణ్ణి అయినందున కూడా నేను కాస్త ఒంటరితనం ఫీలయ్యేవాణ్ని. అందుకు మరి స్పష్టంగా చైతన్యవంతంగా కాకపోయినా ఉపచేతన మస్తిష్కంలో నాకు ఇలాంటి అవసరం ఉండింది. అనగా నలుగురితో చురుగ్గా మెలగడం, కలిసిపోవడం, గుర్తింపు పొందడం వంటివి. ఆ కారణంగానేమో డేల్ కార్నెగీ పుస్తకం 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ పీపుల్' అనే పుస్తకం నాకు చాలా నచ్చింది. చాలా సంతృప్తిని కలుగజేసింది. (ఇది ఈ మధ్యలో తెలుగులోనూ "అందరినీ ఆకట్టుకునే కళ" పేరుతో వచ్చింది).

ఈ పుస్తకాన్ని నేను నిదానంగా రోజుల తరబడి చదివాను. ప్రతి అధ్యాయమూ ఎంతో ఆలోచిస్తూ, అందులో వివరించిన నిజ జీవిత సంఘటనల గురించి ఆలోచిస్తూ లోతుగా చదివాను. అంతర్గతంగా ఉన్న నా వ్యక్తిత్వ అవసరాలకు సమాధానంగా నాకు ఆ పుస్తకంలో ఉన్న నిర్దేశాలు, సూచనలూ అనిపించాయి. నా వ్యక్తిత్వానికి అందులో పేర్కొన్న కొన్ని సూత్రాలు అమలు చేయడం కుదిరేపని కాదని కూడా నాకు అనిపించింది. ముఖ్యంగా ఎక్కడైతే చొరవ తీసుకుని మనమే ముందుకు పోయి చేయాలనేవి నాకు నప్పవని అనిపించింది. కానీ అందులోని మరెన్నో సూత్రాలు నాకు కూడా సాధ్యమౌతాయని అనిపించింది. అలాంటివి మళ్లీ మళ్లీ చదివి చూసుకున్నాను.

నాకు కూడా స్నేహం చేయాలని, నలుగురితో మెలగగలగాలని, కలివిడిగా ఉండగలగాలని ఒక వాంఛ ఉండింది. కనుక ఈ సూత్రాలను నేను గమనించి, ఉపయోగించుకునే విధంగా ఆలోచించాను.

ఇంకో విషయం ఏమిటంటే ఈ పుస్తకం తరువాతి కాలంలో కూడా ఎన్నో సార్లు నా చేతికి రావడం, మళ్లీ మళ్లీ తిరగేయడం, అప్పటికి నా అవసరాలకు సరిపడా అందులో విషయాలు ఎలా ఉన్నాయో ఆసక్తితో, శ్రద్ధతో చూడడం, ఇవన్నీ జరుగుతూనే ఉన్నాయి.

ఇందులో నేను గుర్తించిన విషయాలు, నా జీవితంలో అమలు చేసి లాభం పొందినవి, మనసుకు హత్తుకుపోయినవి కొన్ని ఉన్నాయి.

ఏదైనా ఒక అంశం మీద అతిగా వాదించుకుంటూనే పోవడంవల్ల లాభంలేదని, ఒక వేళ వాదనలో మనం గెలిస్తే ఒక మిత్రుణ్ని కోల్పోతామని, అందుకు వాదన తెగే దాకా లాగొద్దని, దాన్నుండి తప్పించుకోవాలని డేల్ కార్నెగీ చెప్పాడు. ఇది నేను అనుభవపూర్వకంగా నిజమేనని ఉద్యోగంలో చేరి కార్మిక సంఘంలో పని చేస్తున్నప్పుడు, అలాగే వ్యక్తిగత జీవితంలో అనుభవంలో కూడా తెలుసుకున్నాను.

స్ఫూర్తి

తరువాతి కాలంలో ఎన్నో రకాల పుస్తకాలు ఇటువంటి విషయాలకు సంబంధించి వచ్చాయి. కానీ డేల్ కార్నెగీ పుస్తకం మాత్రం ఎప్పటికీ ఒక ప్రాముఖ్య గ్రంథమే. ఇందుకు డేల్ కార్నెగీయే ఆద్యుడు. నేను కూడా తరువాతి కాలంలో చాలా పుస్తకాలు మానవ సంబంధాలకు సంబంధించినవి చదివాను. కానీ నాకు ప్రథమంగా స్ఫూర్తినిచ్చింది ఆ పుస్తకమే. దాని ప్రభావమే నా మీద అన్నిటికంటే ఎక్కువ. మనస్తత్వపరంగా చూస్తే చిన్న వయస్సులో మనకు నచ్చిన పాటలు మన మనసుని హత్తుకున్న పాటలు జీవితాంతం మనకు అదే స్ఫూర్తి, ప్రేరణ, ఆనందాన్ని ఇస్తూనే ఉంటాయి. బహుశా అటువంటి కారణం వల్లే చిన్న వయస్సులో చదివి ఆనందించి, ప్రభావితుడైనందుకు నాకు డేల్ కార్నెగీ 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ పీపుల్' పుస్తకం ఒక మంచి పుస్తకం. నా జీవితంలో కాస్త కలిసి పోయిన పుస్తకం. పుస్తకాలు నేస్తాల వంటివి. మంచి పుస్తకాలు మంచి నేస్తాలు. ఈ పుస్తకం నాకు మంచి నేస్తం.



ఇంకొకటి తప్పు జరిగినప్పుడు, జరిగింది తప్పని ఒప్పుకోవడం. కార్మిక సంఘంలో పని చేసినప్పుడు జరిగిన తప్పులను ఒప్పుకుని సవరించుకోవడానికి పూనుకున్నప్పుడు సభ్యులకు నా మీద నమ్మకం పెరిగిందే తప్ప తరగలేదు. అలాగే మాట్లాడింది పొరపాటని తెలిసినప్పుడు కనీసం మౌనం వహించినా ప్రతిష్ఠ దక్కింది. అలాగే పొరపాట్లను కొన్నిసార్లు సరాసరి నోటితో ఒప్పుకోకపోయినా వాటి విషయంలో చర్యలు తీసుకున్నప్పుడు కూడా జనం అర్థం చేసుకుని నమ్మకాన్ని కొనసాగించారు.

పేరు గురించి డేల్ కార్నెగీ ప్రత్యేకంగా చెబుతాడు. ప్రతివాడికీ భాషలో అన్నిటికంటే తీపి మాట తనపేరే అని అంటాడాయన. పేరు పెట్టి పలకరించగలిగితే సంఘంలో పని చేసేటప్పుడు సభ్యులనుండి మంచి స్పందన వస్తుందని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. కొన్ని సందర్భాల్లో ఈ విషయంలో నాకు బలహీనత ఉన్నచోట ఇతరుల సహాయంతో దాన్ని అధిగమించి ఆ వ్యక్తికి గుర్తింపు అందేలా చేసి సక్రమంగా పని చేయగలిగాను.

అవతలి వారికి తగు మర్యాద ఇవ్వడం, చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతివారి దగ్గరినుండి నేర్చుకోగలం అనే ఆలోచన నాకు చాలా పనికొచ్చింది.

అన్నిటికన్నా ముఖ్యమైంది వినడం గురించి. ఇదైతే నేను అన్నింటికన్నా ఎక్కువగా పాటించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఫలితాలుకూడా అలాగే చాలా లాభదాయకంగానే ఉన్నాయి. ఈ వినడం వల్ల నేను నా జీవితంలో చాలా విషయాలు తెలుసుకున్నాను. నేర్చుకున్నాను. అది లేకుంటే ఎన్నో సందర్భాల్లో నేను నష్టపోయేవాణ్ణి అని నాకు తరువాత అనిపించింది. ఏ పరిస్థితిలోనైనా ఒక అభిప్రాయానికి వచ్చే ముందు నన్ను ఎదుటి వాడి స్థానంలో ఉన్నట్టు ఊహించుకుని వారి స్పందన గురించి నిర్ధారణకు రావడం. దీని వల్ల చాలా సందర్భాల్లో సరియైన నిర్ణయాలు తీసుకోవడం నాకు సాధ్యమైంది. అనవసరంగా జనాలను దూరంచేసే స్థితి తప్పింది.

ఎదుటి వాడు తప్పు చేస్తూ దొరకిపోయినా, వాదనలో ఓడిపోయినా వాడికి అవమానం జరిగినట్టు, కించపరచినట్టు అనుకోకుండా చూడడం చాలా అవసరమని డేల్ కార్నెగీ చెబుతాడు. ప్రతి వ్యక్తికీ స్వాభిమానం చాలా విలువైంది. అది మాత్రం మనవల్ల దెబ్బ తినకుండా మనం చూసుకోవాలి. నేను ఇది ఎల్లప్పుడూ పాటించడానికి ప్రయత్నిస్తూనే ఉంటాను. ఆ పుస్తకం నుండి నేను తెలుసుకుని, ఉపయోగించుకుంటున్న ఒక సూత్రం ఇది. డేల్ కార్నెగీ చెప్పింది ఇంకొక విషయం ఏమంటే మన ఆలోచనల్ని ఇతరులు ఉపయోగించి మంచి జరిగితే అవి వారి ఆలోచనలే అని చెప్పుకుంటే మనం అలాగే వదిలేయాలి. మన ఆలోచనలు శక్తివంతమైనవని మనం తెలుసుకుని ముందుకు సాగిపోవాలి. దీనికి వేరే ఒక రూపు ఉందని నాకు అనిపిస్తుంది. అదేమంటే మనం ఒక సంస్థ లేక సంఘంలో పని చేసేటప్పుడు మన సహచరులకు సలహాలు, సూచనలతోనే కాకుండా వారికి ఉపయోగపడే సమాచారం లేఖలు, పత్రాల ద్వారా కూడా సమకూర్చొచ్చు. దీని వల్ల సమిష్టితత్వం, సమిష్టి పని విధానం బలపడి మనం కూడా సంతృప్తికరంగా ఫలితాలు సాధించగలం. నేను పని చేస్తున్న ఉద్యోగ సంఘంలో, కాలేజీ చదువు పూర్తయి ఉద్యోగంలో చేరిన తరువాత నుండి ఈ పద్ధతిని అవలంబించాను. దీనివల్ల నాకు ఏమీ ఇబ్బంది జరగలేదు. నా జ్ఞాన పరిధి, సామర్థ్యం రెండూ పెరగడానికి అవకాశం లభించింది.

పుస్తకం నిండా ఇలాంటి విషయాలు, సూత్రాలు చాలా ఉన్నాయి. వాటిల్లో ఏ కొన్ని సూత్రాలను మనం క్షుణ్ణంగా పాటించినా చాలా సత్ఫలితాలు వస్తాయి. ఆ రోజుల్లో ఇలాంటి విషయాలు తెలియజేసే పుస్తకాలు లేకపోవడంతో ఈ పుస్తకం చాలా కాలం అంటే చాలా ఏళ్ల వరకు 'ఇంటర్నేషనల్ బెస్ట్ సెల్లర్' – అంతర్జాతీయంగా అత్యధికంగా అమ్మకం అయిన పుస్తకాల జాబితాలో కొనసాగింది. తరువాతి కాలంలో ఎన్నో రకాల పుస్తకాలు ఇటువంటి విషయాలకు సంబంధించి వచ్చాయి. కానీ డేల్ కార్నెగీ పుస్తకం మాత్రం ఎప్పటికీ ఒక ప్రముఖ గ్రంథమే. ఇందుకు డేల్ కార్నెగీయే ఆద్యుడు. నేను కూడా తరువాతి కాలంలో చాలా పుస్తకాలు మానవ సంబంధాలకు సంబంధించినవి చదివాను. కానీ నాకు ప్రథమంగా స్ఫూర్తినిచ్చింది ఆ పుస్తకమే. దాని ప్రభావమే నా మీద అన్నిటికంటే ఎక్కువ. మనస్తత్వపరంగా చూస్తే చిన్న వయస్సులో మనకు నచ్చిన పాటలు మన మనసుని హత్తుకున్న పాటలు, జీవితాంతం మనకు అదే స్ఫూర్తి, ప్రేరణ, ఆనందాన్ని ఇస్తూనే ఉంటాయి. బహుశా అటువంటి కారణం వల్లే చిన్న వయస్సులో చదివి ఆనందించి, ప్రభావితుడైనందుకు నాకు డేల్ కార్నెగీ 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ పీపుల్' పుస్తకం ఒక మంచి పుస్తకం. నా జీవితంలో కాస్త కలిసి పోయిన పుస్తకం. పుస్తకాలు నేస్తాల వంటివి. మంచి పుస్తకాలు మంచి నేస్తాలు. ఈ పుస్తకం నాకు మంచి నేస్తం.

ప్రపంచీకరణ యుగంలో విలువలు అన్నీ కూడా అంగడిలో సరుకుకింద మారే మార్కెట్ మాయాజాల యుగంలో డేల్ కార్నెగీ పుస్తకంలో చెప్పిన సూత్రాలు ఇప్పుడు ఆచరణ సాధ్యమా? లేక ఆచరించటానికి ఎవరైనా పూనుకుంటే వారిని ప్రపంచం అమాయకుల కింద జమకట్టదా? అని అనిపించే పరిస్థితి నేడు నెలకొన్నా ఈ కుళ్ళు పట్టిన సమాజం మారి మంచి సమాజం రావాలంటే మనిషి తనను తాను మెరుగుపర్చుకుని ఉన్నత వ్యక్తిగా రూపొందటానికి చేసే ప్రయత్నం సమర్థించదగినది. అందుకు ఇలాంటి పుస్తకాలను చదవటానికి నేటి

అన్నిటికన్నా ముఖ్యమైంది వినడం గురించి. ఇదైతే నేను అన్నింటికన్నా ఎక్కువగా పాటించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఫలితాలుకూడా అలాగే చాలా లాభదాయకంగానే ఉన్నాయి. ఈ వినడం వల్ల నేను నా జీవితంలో చాలా విషయాలు తెలుసుకున్నాను. నేర్చుకున్నాను. అది లేకుంటే ఎన్నో సందర్భాల్లో నేను నష్టపోయేవాణ్ణి అని నాకు తరువాత అనిపించింది. ఏ పరిస్థితిలోనైనా ఒక అభిప్రాయానికి వచ్చే ముందు నన్ను ఎదుటి వాడి స్థానంలో ఉన్నట్టు ఊహించుకుని వారి స్పందన గురించి నిర్ధారణకు రావడం. దీని వల్ల చాలా సందర్భాల్లో సరియైన నిర్ణయాలు తీసుకోవడం నాకు సాధ్యమైంది. అనవసరంగా జనాలను దూరంచేసే స్థితి తప్పింది.



యువతరాన్ని మనం ప్రోత్సహించాలి. దానివల్ల సమాజానికి ఉపకారం. దీనికి వర్గ రాజకీయ దృష్టి జోడిస్తే ఇంకా ఉపయోగం.

ఏదైనా వ్యాపార, సామాజిక, రాజకీయ సంస్థలో పని చేసేటప్పుడు మనకు మొదట కావల్సింది తోటివారితోనూ, మనం ఆ సందర్భంలో కలిసే ఇతరులతోనూ స్నేహ సంబంధాలు ఏర్పర్చుకోవటం చాలా అవసరం. ఇలాంటి స్నేహ సంబంధాలు ఏర్పర్చుకోవటానికి కావలసిన సూచనలూ, సూత్రాలూ, సిద్ధాంతాలూ ఈ పుస్తకంలో పుష్కలంగా ఉన్నాయి. అందుకు ఏ సంస్థతో సంబంధమున్న వారైనాసరే 'హౌ టు విన్ ఫ్రెండ్స్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ పీపుల్' పుస్తకం చదివి తప్పకుండా లాభం పొందవచ్చు. అన్నట్లు ఈ మధ్యనే ఈ పుస్తకం శాంత సుందరి అనువాదంతో "అందరినీ ఆకట్టుకునే కళ" పేరిట తెలుగులో వచ్చింది. ★

కవిత్వం

తల్లి కాని తల్లి ఒడిలో...!

- ఎస్.ఎం.సుబాని

మండుతున్న ఎర్రని ఎండ
కాలుతున్న ఆకలి కడుపు
ఎండుతున్న లేతగొంతు
ఎక్కిళ్లతో
ఎరుపెక్కిన చెక్కిళ్లతో
సంకలో గుక్కపెట్టి ఏడ్చే
పాలబుగ్గల పసికందు
చుట్టూ జనసమూహం
కన్నుల్లో ఆశ నింపుకొని
బిడ్డ ఎంతగా ఏడిస్తే
అంతగా ఆనందించే అమ్మ
ఆ ఏడుపే ఆమెకు నాలుగు కాసులు
కురిపించే కొండంత పెట్టుబడి
ఆకలి తీర్చే రాబడి
ఏడ్పు విని తల్లడిల్లడానికి
ఆమె పేగు పంచిన కన్నతల్లి కాదు
అవసరానికి అమ్మ రూపమై
వేదనతో...
రోదించే బిడ్డను చూపి
దీనంగా యాచించే అద్దె తల్లి
పేదరికపు ఉచ్చులో
గిలగిలాకొట్టుకుంటూ
పెంచలేక, చంపలేక
కడుపుతీపి చంపుకోలేక
గుక్కెడు పాలకోసం కన్నతల్లి
పట్టెడు మెతుకుల కోసం మరోతల్లి
సాగించే బతుకు పోరులో
విధి వంచితులై, విధిలేక
తల్లులు చేసే యాచన
ధర్మ భూమిలో
దగా చేసే దళారుల దోపిడీ వ్యవస్థలో
యాచించే స్థలాన్ని బట్టి
బిడ్డ బలాన్ని బట్టి
రేటు మారవచ్చు
సంపాదన పెరగొచ్చు
ఎంతోకొంత
క్షుద్బాధ తీరవచ్చు
శోషవచ్చేలా పసివాడి ఘోష
వినిపిస్తున్నా...
కళ్లెదుటే కనిపిస్తున్నా
తప్పెవరిదని అడక్కు
అడిగినా సమాధానం దొరకదు
పేదరికం పెదవి విప్పదు
సమసమాజ నినాదాన్ని నీరుగార్చి
కూడబెట్టిన సంపద కరిగి కరుణించదు
భావి భారత పౌరుల బతుకుల్లో
రగిలే ఆరని ఆకలి కార్చిచ్చుని చూసి
మానవత్వం సిగ్గుతో తలదించదు
నీవైనా..
నేనైనా...
సమాజమైనా...
సర్కారైనా...
కారణమేదైనా
కారకులెవరైనా
కరడుగట్టిన గుండెలు
కరగనంత వరకు
సంక్షోభ చెరను వీడి
సంక్షేమ భానుడు
వారి బతుకుల్లో
కాంతులు నింపనంత వరకు
దుర్మార్గపు విధానాల,
నినాదాల నిట్టూర్పు సెగల్లో
చిగురించాల్సిన చిన్నారుల
పసి(డి) బాల్యం
"తల్లి కాని తల్లి ఒడిలో"
తల్లడిల్లుతూ ...తల్లడిల్లుతూ...
వాడిపోతుంది.

✶

"చె (ఎ)రుపు"

- తంగిరాల

తలుపుల వలపుల "తృణ"
మూలా లెక్కడివో అంతుబట్టని
విషవృక్షాలైనాయి....
కలాల కందని కులాసాల
విలాసాల కుదుళ్ళ మెదళ్ళకు
అందని అక్షర చె(ఎ)రుపు
'కుతర్కపు రణం ఓ వ్రణం-
ఎర్రదనం "వంగపండులా" వెలిసి
పోతున్న వేళ- మీరెక్కిన
వృక్ష మూలాలు సర్కారు ఎరువుతో ఎదిగాయ్
అష్టకష్టాలు తీర్చే రాజ్యభ్రమ
అష్టదశాబ్దాల అలజడుల భారం
రుణతంత్ర భారతాన్ని రణతంత్రం చేస్తూ
విప్లవ "వేణు" గాన రవళులు వింటున్నాం
బుల్లి తెరపై మేధో వాచాలత్వం నిత్య వీక్షణం
ఎమర్జెన్సీలో అబ్బిన అక్షర "దీక్ష"తో
పల్లె కన్నీళ్ళ ధనికుల పన్నీళ్ళుగావిస్తూ - గానిస్తూ
మా.వో - స్వాభిమానం ము (ఇ) డుపుల పాల్జేస్తూ
వ్యాపార విప్లవ వారసులారా! తుపాకులకందని
జనచైతన్య స్రవంతి ముందు మీ దోపిడి తంత్రాన్ని
రాబోయే జనతా ప్రజాతంత్రం కూల్చక మానదు!
నిర్మించక పోదొక నూతన స్వర్గం!
అదే మా'నవ' చైతన్య దుర్గం!

✶



వికాసం



...సమయమేదీ!

సమయం ఎంతో విలువైంది. ఒక విషయం చెప్పాలంటే సమయం మానవ జీవితాన్నే శాసిస్తుంది. గడియారం నడిచేంత యాంత్రికంగా మన జీవితాలు ఉన్నాయి. కానీ గడియారంలోని పెద్ద ముల్లంత స్వతంత్రంగా మన జీవితాలు కూడా ఉంటే ఎంత బాగుంటుందో కదా!

ఒక్కోసారి మన జీవితంలో చాలా ప్రాముఖ్యతనివ్వాల్సిన పనులు కూడా ఆదరాబాదరాగా చేయాల్సివస్తుంది. దానివల్ల మన ఎదుటి వాళ్లు చాలా బాధపతారు. మనం కూడా ఎన్నో ఆనందాలనూ, అనుభూతులనూ కోల్పోతాం. మనకు ఎన్నో పనులుంటాయి. ఆఫీసు పని, మీటింగులూ, క్యాంపులూ, బయటికి వెళ్లి చేయాల్సిన పనులూ ఉంటుంటాయి. వాటిని నిర్వర్తించడంలో పడి మనం చాలా ముఖ్యమైన విషయాలను పక్కన పెడతాం.

మన కుటుంబ సభ్యులకు బాలేదని తెలిసి వెళ్లలేకపోతే...! మనకీ బాధగా ఉంటుంది. కానీ పలకరించి ఓదార్చాలని ఉన్నా ఆఫీసు పని ఒత్తిళ్ల మూలంగా 'పరామర్శ' పనిని పక్కన పెడతాం. కానీ దీనివల్ల అవతలివాళ్లు "నాకు బాలేకపోతే నన్ను పలకరించనైనా పలకరించలేదు" అని బాధపడతారు. వాళ్లకి తెలియదు కదా మన టెన్షన్. ఎన్ని పనులున్నా పక్కన పెట్టి దగ్గరి వారి కోసం కొంత సమయాన్ని తప్పక కేటాయించాలి. వారి పక్కన కూర్చుని కాసేపు వారితో ఆప్యాయతగా మాట్లాడి ఓదారిస్తే వాళ్లకి హాయిగా ఉంటుంది. మనకూ తృప్తిగా ఉంటుంది. ఇది వాళ్ల త్వరగా కోలుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. బంధువుల విషయమే కాదు! రొటీన్ పనులతో పడిపోయి అప్పుడప్పుడూ మన స్నేహితులను కూడా నిర్లక్ష్యం చేస్తుంటాం. వాళ్ల ఇళ్లకు వెళ్లకపోయినా కష్టసమయంలో కనీసం ఫోన్ చేసి మాట్లాడినా వాళ్లు ఎంతో సంతోషిస్తారు.

ఇక పిల్లలు తమ తల్లిదండ్రులతో గడపాలని, ఆడుకోవాలని, ఎంచక్కా బయటికి వెళ్లాలని అనుకుంటారు. అవి మనకు తెలిసినా మన పనులు ఎక్కడ వెనకపడిపోతాయోననే భయంతో వాళ్ల చిన్న చిన్న కోరికలను కూడా తీర్చడానికి ప్రయత్నించం. కానీ దాని వల్ల ఆ చిన్ని మనసులు ఎంత బాధపడతాయో ఆలోచించం.

మనం ఆఫీసు పనులను ఎలాగూ మానేయలేం. కానీ మనం వెచ్చించే సమయంలోనే కొంత సమయాన్ని వారి కోసం కేటాయిస్తే వాళ్లు చాలా సంతోషిస్తారు. వాళ్లలో నూతన ఉత్సాహాన్ని నింపినట్లువుతుంది. కనీసం ఆదివారం రోజైనా పిల్లలతో పూర్తిగా గడిపితే వారూ హేపీ. మనమూ హేపీ.

నిజమే సమయానికి, సమయాన్ని కేటాయించడానికి ప్రాముఖ్యత ఉంది. అయితే దాన్ని ఒక మంచి పద్ధతిలో కేటాయించుకోవాలి. ఒక్కోసారి మన సమర్థవంతమైన, ఫలసాయాన్నిచ్చే మంచి అంశాలు మూలనపడతాయి. ప్రతి ఒక్కరూ ప్రతి నిమిషం ఏది ముఖ్యమైంది అనేది గుర్తుంచుకోవాలి.

ఒక రోజు ఏమైందంటే సునీల్, అనిల్ తమను బయటికి తీసుకెళ్లమని వాళ్ల నాన్న సుధాకర్‌ను అడిగారు. (సుధాకర్ ఎప్పుడూ తన పనులతో బిజీగా ఉంటాడు. పిల్లలకు ప్రత్యేకంగా ఒక సమయాన్ని కేటయించడు.) ఆ రోజు ఆదివారం. "ఎందుకో సరే అన్నాడు. సుధాకర్ ఒప్పుకోవడంతో ఆ పిల్లల సంతోషానికి అంతులేదు. కుటుంబమంతా కలిసి ఆ సాయంత్రం పార్కుకు వెళ్లారు. సుధాకర్ టిక్కెట్లు కొని చిల్లర కూడా తీసుకోకముందే పిల్లలు పార్కు లోపలికెళ్లి ఆట స్థలాన్ని చూసుకున్నారు.

సుధాకర్ పార్కులో ఉన్న ఒక బెంచిపై కూర్చున్నాడు. ఆయన భార్య పిల్లలకు తినుబండారాలను తీసుకురావడానికి వెళ్లింది. ఇంతలో పిల్లలు ఆడుకునే చోట ఒక తండ్రి తన కూతురు ఆడుతుంటే డిజిటల్ కెమెరాలో ఫొటోలు తీస్తున్నాడు. కాసేపటికి ఆయన వచ్చి సుధాకర్ కూర్చున్న బెంచిపై మరోపక్క కూర్చున్నాడు. పరిచయాల తర్వాత వాళ్ల ఇద్దరి మధ్యా కాసేపు సంభాషణ జరిగింది.

ఆయన డిజిటల్ కెమెరాలో తన కూతురి ఫొటోను చూపించాడు. ఆమె ఆడుకుంటున్న చోటే సుధాకర్ పిల్లలూ ఆడుకుంటున్నారు. ఆ ఫొటోలో సునిల్ ఉండడంతో అతను తన కుమారుడని చెప్పాడు సుధాకర్. ఆ వెనకాలే ఉన్నది తన కూతురు సుజిత అని చెప్పాడాయన.

కాసేపయ్యాక ఆయన తన వాచీ చూసుకుని "సుజితా ఇక వెళ్దాం" అన్నాడు.

ఆ మాట వినగానే ఆ అమ్మాయి మొహం వాడిపోయింది. "ఇంకొంచెం సేపు ఆడుకుంటాను నాన్నా! ప్లీజ్!" అంది. అప్పుడు వాళ్ల నాన్న నవ్వుతూ "సరే బంగారు తల్లీ!" అన్నాడు.

అది చూసిన సుధాకర్ "మీరు మీ కూతురితో చాలా చనువుగా వుంటారనుకుంటాను" అంటాడు.

దానికాయన నవ్వుతూ డిజిటల్ కెమెరాలో ఉన్న తన కొడుకు రంజిత్ ఫొటోను చూపించాడు. "నా కొడుకు గత సంవత్సరం రోడ్డు యాక్సిడెంటులో మాకు దూరమయ్యాడు" అన్నాడు.

అప్పుడాయన భార్య కల్పించుకుని "ఈయన రంజిత్‌తో ఎప్పుడూ ఎక్కువగా ఉండేవాడు కాదు. ఎప్పుడు చూసినా ఉద్యోగ రీత్యా ప్రయాణాలు చేసేవారు" అని చెప్పుండగానే.... సుజిత అక్కడికి వచ్చింది.

"నాకు ఇవాళ చాలా ఆనందంగా ఉంది నాన్నా, నేను ఆడుకోవడానికి ఎక్కువ సమయాన్ని ఇచ్చారు" అని సంతోషంగా అంది. తర్వాత వాళ్లు అక్కడి నుండి వెళ్లిపోయారు.

అయితే ఆయన వెళ్లే ముందు "నేను నా కూతురు ఆడుకోవడానికి ఎక్కువ సమయం ఇచ్చానని అనుకుంటుంది. కానీ దానివల్ల నిజానికి నాకు తన ఆటను ఎక్కువ సేపు చూసే అవకాశం లభించింది" అన్నాడు.

పిల్లలు ఆడుతూ పెద్దగా కేరింతలు పెడుతున్నా సుధాకర్‌కు మాత్రం ఆయన అన్న చివరి వాక్యమే చెవుల్లో మారుమోగింది.

జీవితంలో ఆయా విషయాలను బట్టి వాటికి ప్రాముఖ్యతనివ్వాలని అప్పుడు తెలుసుకున్నాడు సుధాకర్. జీవితంలో ఏ విషయాలకు ప్రాముఖ్యతనివ్వాలి అని తనకు తాను ప్రశ్న వేసుకున్నాడు. ఆ కొన్ని నిమిషాల విలువేంటో తెలుసుకున్నాడు. తనకిష్టమైన వారికి ఎక్కువ సమయం కేటాయించాలని అనుకున్నాడు. తనకు అది కొంచెం సమయమే అనిపించినా, తనను ఇష్టపడే వారికది చాలా ఎక్కువని, ఆ కొంచెం సమయమే బంధాలను గట్టి పరుస్తుందని గ్రహించాడు.

సమయం చాలా విలువైంది మనం దానిని సక్రమంగా వినియోగించుకోవాలి.

- సంధ్య



సీతాఫలం సంగతులు

శీతాకాలం వస్తూ వస్తూ తనతో పాటు సీతాఫలాలను కూడా తెస్తుంది. ఇవి చాలా రుచిగా, తియ్యగా ఉంటాయని వేరే చెప్పక్కర్లేదు. అందుకే వీటిని కస్టర్డ్ ఆపిల్ అని కూడా అంటారు. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి తినడం వల్ల జలుబు చేస్తుందని కొందరు విశ్వసిస్తారు. కానీ అటువంటి భయాలేమీ పెట్టుకోవద్దు. చక్కగా తినేయొచ్చు. సీతాఫలాల్లో అనేక పోషక విలువలు ఉన్నాయి. మరి ఇవాళ సీతాఫలం సంగతులు తెల్సుకుందామా!

సీతాఫలాలను మనం కొనుక్కుంటుంటాం. పెరట్లోనో, పొలాల్లోనో చెట్టు వుంటేసరి. లేకపోతే కొనుక్కోవాల్సిందేకదా. అటువంటప్పుడు మరి ఎలాంటివి ఎంపిక చేసుకోవాలి?

పక్వానికొచ్చిందని ఎలా తెలుస్తుంది?

కాయ బుడిపెల మధ్య ఎర్రగా ఉంటే అవి పక్వానికి వచ్చినట్లు. పండ్లు తెచ్చుకుంటే అప్పుడే మొత్తం తినాల్సివస్తుంది. అందుకే పండ్లకంటే కాయలు తెచ్చుకుని మాగబెట్టుకుంటే నాలుగురోజులపాటు తినొచ్చు. అయితే అవి పండడానికి రసాయనాలను మాత్రం వాడకూడదు. కావాలంటే నిప్పుల మీద కాల్చుకుని తినొచ్చు. ఇవి కూడా చాలా రుచిగా ఉంటాయి. పండ్లలో లభించే పోషకాలన్నీ వీటిలోనూ ఉంటాయి.

ఎన్ని లాభాలో!

సీతాఫలాలు చాలా సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల ఒంట్లో కొవ్వు చేరదు. దాదాపు చెట్టులోని అన్ని భాగాలు ఔషధాలుగా ఉపయోగపడతాయి.

♦ సీతాఫలం ఆకులతో చేసిన కషాయం తాగితే కడుపులోని నులిపురుగులు వంటివి చచ్చిపోతాయి.

♦ చెట్టు బెరడును గానీ, ఆకులను గానీ నూరి దాన్ని పుండ్లమీద గానీ, కురుపుల మీద గానీ రాసుకుంటే అవి త్వరగా నయమౌతాయి.

♦ వేర్లు పంటినొప్పి నుండి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

♦ సీతాఫలం గింజలను ఎండబెట్టి మెత్తగా నూరి ఆ పొడిని కొబ్బరి నూనెలో కలిపి తలకు రాసుకుంటే పేలు చచ్చిపోతాయి.

♦ సీతాఫలాలు కఫోత్సారకంగా, ఉత్తేజాన్ని, కలిగించేవిగా, రక్తవర్ధినిగా ఉపయోగపడతాయి.

♦ రక్తహీనతను నయంచేయడానికి కూడా ఉపయోగపడతాయి.

♦ వేర్లతో చేసిన కషాయం తాగడం వల్ల జ్వరం తగ్గిపోతుంది.

♦ బెరడు కషాయం అతిసారను కూడా తగ్గిస్తుంది. ఒకవేళ పరిస్థితి సీరియస్‌గా ఉంటే బెరడు, ఆకులు, పచ్చికాయలు ఒక లీటరు నీళ్లలో మరిగించి వాటిని రోగికి తాగించాలి. ఇది జీర్ణశక్తికి కూడా చాలా మంచిది.

♦ అంతేకాదు ఈ పండు వాంతులను, తలతిప్పటాన్ని అరికడుతుంది. డయేరియా వ్యాధిని తగ్గిస్తుంది.

♦ సీతాఫలం ఆకులతో రంగులను, ఇంకును, పచ్చబొట్టును తయారుచేయు వస్తువులను చేస్తారు. ఈ చెట్లు మొత్తం ఆకుల నుండి వేర్ల వరకు హైడ్రోజన్ సయనైడ్‌ను కలిగి ఉంటాయి.

ఉష్ణ ప్రదేశాలలోనే ...

ఇవి ఎక్కువగా ఉష్ణ ప్రదేశాలలోనే దొరుకుతాయి. వీటి శాస్త్రీయ నామం అన్నోనా స్క్వామోసా. వీటికి భారత దేశంలో ప్రత్యేకత ఉంది. సీతాఫలాలను రామాఫలాలు అని కూడా అంటారు. సీతాఫలం చెట్లు పది మీటర్ల(33 అడుగులు) ఎత్తు వరకూ పెరుగుతాయి.

ఇవి ఉష్ణమండల దేశాలైన ఈశాన్య ఆసియా, తైవాన్, ఇండియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికాలలోని అడవులలో ఎక్కువగా దొరుకుతాయి. ఇవి గుండ్రంగా 7 నుండి 12 సెంటీమీటర్ల వరకు ఉంటాయి. వీటిని వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా పిలుస్తారు. బ్రిటన్‌లో ఇదే జాతికి చెందిన పండ్లను చెరిమోయా అని అంటారు. స్పెయిన్‌లో అనోన్ లేదా రినోన్ అంటారు. ఫ్రెంచివారు కోయెర్ డి బోయెర్, పోర్చుగీసు వారు కొరాకో డి బోయిర్, స్పానిష్ వారు కొరాజన్ అని పిలుస్తారు. కొన్ని ప్రాంతాలలో వీటిని షుగర్ ఆపిల్ లేదా స్వీట్‌సోప్ అని అంటారు. కొందరు జమైకా ఆపిల్ అని కూడా అంటారు.

పుట్టుపూర్వోత్తరాలు

సీతాఫలం వెస్ట్ ఇండీస్‌లో పుట్టిందని నమ్మకం. భారతదేశంలో మొదట కలకత్తాలోనే పండించేవారు. తర్వాత అన్ని ప్రదేశాలలోనూ దీన్ని పండిస్తున్నారు. అయితే నగరాలలో ఇవి దొరకడం కొంచెం కష్టమే. చెట్టు మీద పండినవాటిని తెంపుతున్నప్పుడు తేలికగా తొడిమ ఊడి వస్తుంది. ఈ పండ్ల గుజ్జును మిల్క్ షేక్‌లలోనూ, ఐస్‌క్రీములలోనూ ఉపయోగిస్తారు.

సీతాఫలం చెట్టు కొమ్మలను నరికినప్పుడు వచ్చే రసం వగరుగా ఉంటుంది. ఇది కళ్లకు చాలా ప్రమాదకరం.

★

వంద గ్రాముల సీతాఫలంలో

పీచు పదార్థాలు -3.8 గ్రాములు
కార్బోహైడ్రేట్లు - 22.6 గ్రాములు
కొవ్వు పదార్థాలు -0.6 గ్రాములు
ప్రొటీన్లు -1.82 గ్రాములు
నీరు -68.3-80.9 గ్రాములు
థియామైన్(విటమిన్ బి1) -0.097 మిల్లీగ్రాములు
రైబోఫ్లావిన్(విటమిన్ బి2) -0.131 మిల్లీగ్రాములు
నియాసిన్(విటమిన్ బి3) -0.859 మిల్లీగ్రాములు
విటమిన్ సి -29.7 మిల్లీగ్రాములు
కాల్షియం -22.3 గ్రాములు
ఐరన్ -0.78 గ్రాములు
ఫాస్ఫరస్ -23.4 మిల్లీగ్రాములు ఉంటాయి.



క్రైమ్ కథ

వాంగ్మూలం

- యర్నాగుల సుధాకరరావు

కిషోర్ చనిపోయేముందు పోలీసులు, మెజిస్ట్రేట్ ముందు తన వాంగ్మూలం వినిపించాడు. ఏమి చెప్పాడా అని నందా గ్యాంగ్ ఆరా తీసింది. తెలిసిన పోలీస్ అధికారిని వాకబు చేసింది. ఏమీ చెప్పలేక పోయాడు. 'ఆ కిషోర్ చచ్చేవాడు చావకుండా చాలాసేపు వాంగ్మూలం అంటూ వాగాడు. ఎవరి మీదకు తెచ్చాడో ఏమో? అది తెలిస్తేగానీ మనమేం చేయాలో తోచడంలేదు' అని నందా తల పట్టుకున్నాడు.

మెజిస్ట్రేట్‌కు చెప్పడంతో కిషోర్ సరిపుచ్చలేదు. ఇన్‌స్పెక్టర్ స్వరూప్‌కీ చెప్పాడు. ఇక్కడే కిషోర్ మన మీద చెప్పి ఉంటాడు. స్వరూప్ దర్యాప్తులో ఉన్నాడు. ఏక్షణమైనా మనవైపుకు రావచ్చు అని గ్యాంగ్‌లోని వారంతా తమకు తోచింది చెప్పారు. ఏది ఏమైనా నందాగ్యాంగ్ ఆ సిటీలో కనిపించకుండా పోయింది. అలా నెలరోజులు గడిచిపోయాయి.

ఇన్‌స్పెక్టర్ స్వరూప్ దర్యాప్తులో భాగంగా కనీసం ఒక్కరిని కూడా పోలీస్‌స్టేషన్‌కు పిలవనే లేదు. తనకు కిషోర్ ఏంచెప్పాడో తన పైఅధికారులకు కూడా చెప్పకుండా దాచాడు. ఒకరిద్దరు అధికారులు మాకు చెప్పకుండానే పరిశోధన చేయడమా? అని చిర్రెత్తిపోయారు. అయినా స్వరూప్ రాత్రీ పగలూ సిటీ అంతా తిరగుతూనేఉన్నాడు ఎవరెవరికోసమో ఆరా తీస్తూనే ఉన్నాడు. ఇదంతా ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న నందా గ్యాంగ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. వారికి రావాల్సిన దాదాగిరి మామూళ్లు అన్నీ ఏదో ఒకరోజు గ్యాంగ్‌లోని ఒకరిద్దరు అజ్ఞాతం వీడి వచ్చి వసూలు చేస్తున్నారు. ఆ వసూళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

స్వరూప్ తన రూమ్‌లో కూర్చుని కిషోర్ ఫైలు తిరగేశాడు. కిషోర్ అతని ఫ్రెండు మదన్ ఇద్దరూ కారులో వస్తుండగా కొందరు దుండగులు కారాపి దాడి చేశారు. విచక్షణారహితంగా కత్తులు, బాకులతో ఇద్దరినీ పొడిచారు. మదన్ ఆ దుండగులను బతిమిలాడి నన్ను పొడవండి. చంపండి. కిషోర్‌కు మీకు ఎలాంటి కక్షలూ, పగలూ లేవు. అతణ్ణి చంపొద్దు అని వేడుకున్నాడు. మదన్ మాటమీద కిషోర్‌ను కొన్నిబలమైన కత్తిపోట్లతో వదిలిపోయారు.

ఆ వెంటనే ఎవరో పోలీసులకు సమాచారం అందించారు. వారు కొన ఊపిరితోవున్న కిషోర్‌ను హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేశారు. డాక్టర్లు చూడగానే ఏక్షణమైనా చస్తాడని ప్రకటించి వైద్యం అలా ఇలా అందించారు. ఏదో చెప్పాలనుకుంటున్నాడని చెప్పారు. మెజిస్ట్రేట్ వాంగ్మూలం నోట్ చేశారు. ఆ వాంగ్మూలంలో తను అన్యాయంగా దుండగుల చేతుల్లో బలైపోయానని మాత్రమే చెప్పాడు. తప్పితే తనను పొడిచింది ఎవరో కనీసం ఆనవాళ్లుకూడా చెప్పలేక పోయాడు. అప్పటికే కిషోర్ కళ్లునిలిచి పోయాయి.

స్వరూప్ అక్కడికి చేరుకున్నాక మెజిస్ట్రేట్ "కిషోర్‌ను డాక్టర్‌కు చూపించండి. చనిపోయినట్టున్నాడు. వాంగ్మూలం ఏమీ చెప్పలేక పోయాడు" చెప్పి వెళ్లిపోయాడు. అక్కడ ఉన్నది స్వరూపే. కీలకసాక్ష్యం ఏమీ చెప్పలేదు. దుండగులు అని చెప్పాడంతే. ఎవరాదుండగులు? ఏ కారణం వల్ల చంపారో తెలియదు. వెంటనే కిషోర్‌బాడీ పక్కనే కూర్చుని తన డైరీలో నోట్‌చేయడం మొదలుపెట్టాడు. అప్పటికే డాక్టర్ వస్తే ప్లీజ్ వెనక్కిపొండి అన్నట్టు అల్లంతదూరంలోనే సైగచేసి పంపేసి చాలాసేపు నోట్‌చేశాడు. వాస్తవానికి కిషోర్ చెప్పిందిలేదు. అతడెప్పుడో చచ్చిపోయాడు. డైరీలో రెండుపేజీలు నింపేసి లేవడం తలచుకుని స్వరూప్ నవ్వుకున్నాడు.

నెలరోజుల పాటు మదన్ కిషోర్‌ల జంటహత్యల వెనుక అసలు హంతకులను పట్టుకోవడానికి తను వేసిన కిషోర్ వాంగ్మూలం ఎత్తుగడకు మంచి ఫలితం వచ్చింది. సిటీలో ఉన్న ఆరు గ్యాంగ్‌లలో నందాగ్యాంగ్ జంటహత్యలు జరిగిన నాటినుంచి సిటీలో లేకుండా అజ్ఞాతంలో ఉన్నారు. వారే చేశారని ఇట్టే పసిగట్టాడు. ఇక ఉపేక్షించకుండా అజ్ఞాతంలో ఉన్న వారిని వెలికి రప్పించడానికి పత్రికలకు జంటహత్యలు చేసిన హంతకుడు పోలీసులకు చిక్కిపోయాడు అని చెప్పాడు. ముఖంమీద నల్లని ముసుగుకప్పి ఒక ఫొటో చూపించి చేతులు దులుపుకున్నాడు.

పోలీసులు మేకమెదడు ఆలోచనలకు పరాకాష్టగా ఉన్నారు అని నందాగ్యాంగ్ నవ్వుకుని అజ్ఞాతం వీడి సిటీలోకి ఎంటర్ అయిపోయి రెట్టింపు ఉత్సాహంతో తమ మామూళ్లవసూళ్లలో దిగిపోయింది. స్వరూప్ ఆ గ్యాంగ్‌లో ఉన్న పదిమందిని అరెస్టుచేసి ఇంటరాగేట్ చేశాడు. నందా! నువ్వు నిజం చెప్పకుంటే ఎన్‌కౌంటర్ చేయడానికి కూడా వెనుకాడను. పైగా మీ అరెస్టులు రికార్డులో లేవు. ఏమిచేసినా చెల్లుబాటు అవుతుంది. ఎలాగూ గ్యాంగ్ వార్‌లున్నాయి గుర్తుపెట్టుకో! అని హెచ్చరించాడు.

పోలీసుల చిత్రవధకు భయభ్రాంతులై నందా అనుచరులు ఒప్పుకున్నారు. మేమే జంటహత్యలు చేశాం. ఇలా మాతో చేయించిన వాడు జయరాజ్ అనే మద్యం వ్యాపారి. ఒకప్పుడు మదన్‌తో జయరాజ్‌కు వ్యాపార లావాదేవీలున్నాయి. ఆ తరువాత ఇద్దరు ఒకరంటే ఒకరు గిట్టని వారైపోయారు. మదన్ వ్యాపారాల్లో తెలివైనవాడు. అతడు బతికుంటే తను పతనమవుతానని మాతో చంపేపథకం వేశాడు. మొత్తం వివరించారు. ఎలాచంపింది అర్ధరాత్రివేళ ఊరవతల వస్తున్న కారును ఆపి చంపినతీరు చెప్పారు.

"మదన్‌తోబాటు మరి కిషోర్‌ను ఎందుకు చంపారు?"

"అతడు మా గురించి చెప్పేస్తాడని భయంతో అతణ్ణి లేపేద్దామనుకుని పొడిచేశాం. కత్తిపోట్లకు గురైన మదన్ మా కాళ్లావేళ్లా పడ్డాడు. మన తగువుల్లో కిషోర్‌కి సంబంధం లేదు అని ప్రాధేయపడ్డాడు. అందుకే కొన్ని కత్తిపోట్లకు పరిమితం అయ్యాడు. వాడు బతికి మమ్మల్ని మీకు అప్పగించాడు" చెప్పాడు నందాగ్యాంగ్‌లో ఒకడు.

"కిషోర్ ఏమీ చెప్పలేదు. కేవలం ఎవరో దుండగులు దాడి చేశారని మెజిస్ట్రేట్‌కు చెప్పి కన్నుమూశాడు. నేను కిషోర్ శవం ముందు కూర్చుని నాతో అతడు చెబుతున్నట్టుగా నోట్ చేస్తున్నట్టు నటించాను. మీరు భయపడి నెలరోజులు మీ దాదాగిరి వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అప్పుడు దుండగులు అనే కిరాయి హంతకులు ఏ గ్యాంగ్‌లో ఉన్నారో వెతికాను. మీ గ్యాంగ్ మొత్తం దాక్కున్నారు. మిమ్మల్ని అనుమానించి ఎవడినో హంతకుడిగా ముసుగు ఫొటో పత్రికలకు విడుదలచేశాను. మీరు బయటికి వచ్చారు. నా పథకం అనుకూలించింది" అని వారికి చెప్పాడు స్వరూప్.

ఆ వెంటనే జయరాజ్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

★

విజ్ఞాన వీచిక

చెప్పినట్టు చేసేస్తాం

అయిబో రోబో


బొమ్మలేసే రోబో

మనకు సహాయకులు, మన పనులను సులభం చేసే వాళ్లు, మనకు అన్ని విధాలా తోడ్పడే వాళ్లూ, వీలైతే మనం చేయలేని పనులను చేసిపెట్టేవాళ్లూ ఉంటే ఎంతో బావుండునని చాలాసార్లు అనుకుని ఉంటాం. మనం ఊహించుకున్న సహాయకులు మనలాగే మనుషులు కాదనుకుంటే?

-కాకర్లమూడి విజయ్

బహుశా ఇదే ఆలోచన నుంచి రోబోలు పుట్టాయి కాబోలు. ఒకేరకమైన పనిని పదే పదే చేయడం యాంత్రికమవుతుంది. అటువంటి పనులకు యంత్రాలనే నియమిస్తే? ఆ యంత్రాలను మనం నియంత్రించగలిగితే? వీటికి సమాధానమే రోబోలు. ఇవి వచ్చిన తొలిరోజుల్లో (ఇప్పటికీ చాలా వరకు) మరీ యాంత్రికమైన పనులకు మాత్రమే వాడేవారు. వాహనాల తయారీ క్రమంలో, వెల్డింగు చేయడం, బోల్టులు బిగించడం, రంగులు వేయడం, కంప్యూటర్లలోనూ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులలోనూ, సర్క్యూట్లు బిగించడంలోనూ.. ఇలా అనేకానేక పనుల్లో రోబోలు సహాయపడుతున్నాయి.

తోడుగా!

రోబోలు కూడా ముందుగా 'ప్రోగ్రాం' చేయబడ్డ పరికరాలే. వాటిలోనూ 'చిప్' ఉంటుంది. దానిలో పొందుపరిచిన 'ఆజ్ఞ'లను అవి తుచ తప్పకుండా పాటిస్తాయి. చాలా వరకు రోబోలు ఒకే చోట స్థిరంగా ఉంటాయి. సైన్సు ఫిక్షన్(కల్పిత) కథల్లో మనుషుల్లా కదిలే రోబోలను ఊహించడం ప్రారంభమైన తరువాత ఆ బాపతువి తయారు చేస్తున్నారు. ఇవి మనిషి ఆకారంలో ఉంటూ ఎన్నోవిధాలుగా మనుషులకు తోడు కల్పిస్తున్నాయి.

జపాన్‌లో ఇటీవలికాలంలో ఏక సంతానంపై దృష్టి పెరిగింది. ఇంట్లో ఒకే సంతానం ఉండటం, ఆ పిల్ల/పిల్లవాడికి తోడు లేకపోవడంతో రోబోలే తోడుగా ఉండే విధంగా వాటిని కుక్కపిల్లల ఆకారంలో చేయడం ఎక్కువైంది. అటువంటి రోబోలకు గిరాకీ కూడా బాగానే ఉందట. ఇంటికి వచ్చిన వారిని చూసి తోక ఊపడం, దగ్గరికి సరసరా వచ్చేయడం, చిన్న చిన్న ముద్దు శబ్దాలు వంటివి చేస్తూ ఈ కుక్కలు పిల్లల ఆదరణ పొందాయి! అయితే ప్రస్తుత ఆర్థిక మాంద్యంలో ఇవి కాస్త తగ్గుముఖం పట్టాయని తెలుస్తోంది. అయితే రాబోయే కాలం రోబోలదే అంటున్నారు నిపుణులు. రేడియోల నుండి శాటిలైట్ ఫోన్లవరకు మన జీవితాల్లో ప్రవేశించి పెనుమార్పులు తెచ్చాయి. మనకు తెలీకుండా రోబోలూ వచ్చేస్తాయి. పిల్లలకు వినోదాన్ని పంచుతాయి. తోడునిస్తాయి. ఇంట్లోనూ, పరిశ్రమల్లోనూ, ఆఫీసుల్లోనూ పని చేసిపెడతాయి.

అచ్చం మనిషే

ఇప్పుడు రోబోలు చాలా వరకు కీలుబొమ్మల్లా కనిపించినా భవిష్యత్తులో అచ్చం మనుషుల్లాగే ఉండే రోబోలను చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చర్మం నుండి కళ్లవరకు సాధ్యమైనంత మానవ లక్షణాలను పొందుపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే, రూపమే కాకుండా ప్రవర్తన కూడా మనిషిలాగే ఉండే విధంగా అవి రూపొందబోతున్నాయి.

ఇప్పటికే స్పర్శను గ్రహించే, వాసనను పసిగట్టే రోబోలు తయారయ్యాయి. ఇక కేవలం మనం చెప్పినట్టే కాకుండా స్వంతంగా ఆలోచించే వీలున్న రోబోలూ అసాధ్యం కాదంటున్నారు రోబో శాస్త్రవేత్తలు.

కాపలా కాసే రోబోలు

ఈ రోబోల తయారీలో జపాన్ కంపెనీలు ముందున్నాయి. సోనీ తయారు చేసిన 'అయిబో' అనే కుక్కపిల్ల రోబో చాలా ప్రజాదరణ పొందింది. అయితే ఖరీదు ఎక్కువ కావడంతో దీని గిరాకీ పడిపోయింది. అలాగే రోబోలియర్ అనే మరో రోబో ఇంటి కాపలాకు పనికి వస్తుంది. ఇంటి చుట్టూ గస్తీ తిరుగుతూ చుట్టపక్కల విషయాలను వీడియోతీసి పంపుతుంది. ప్రస్తుతానికి దీని అమ్మకాలూ అంత ఎక్కువగా లేవు. నిజంగా ఉపయోగపడని రోబోలు, కేవలం ఆటవస్తువులుగానో, సరదాగా పరికరాలుగానో పనిచేసేవాటికి భవిష్యత్తు లేదన్నది తేలిపోయింది.

బాంబులను పసిగడతాయిలా...

బ్రిటన్ సైన్యానికి రోబోల సహాయం త్వరలో రాబోతుంది. శత్రువులు అమర్చిన బాంబులను నిర్వీర్యం చేయడానికి వీటిని ఉపయోగించనున్నారు. వీటిలో అమర్చిన 20 సూక్ష్మమోటార్లు బాంబుకి దూరంగా ఉన్న బాంబునిర్వీర్యక నిపుణుల చేతికదలికలను అనుకరిస్తాయి.

ఇలాంటి ప్రమాద పరిస్థితులను అధిగమించడానికి మనుషుల బదులు రోబోలు రంగంలోకి దిగడం మంచిదే. కానీ పరిశ్రమలలో మనుషులను (కార్మికులను) తోసిరాజని ఇవి రాజ్యమేలడం మంచి పరిణామం కాదనేవాళ్లూ ఉన్నారు. అయినా వాటి ఉపయోగం తప్పనిసరి అనిపిస్తోంది.

మానవ మేధకు దీటుగా దాదాపు ఆలోచించగల మరమనిషిని తయారుచేయడం మనిషికే చెల్లింది. రోబోలు మన జీవితాలను సులభతరం చేస్తాయో, మరింత సంక్లిష్టం చేస్తాయో కాలమే చెబుతుంది. కానీ రోబో నిర్మాణాలు మాత్రం తగ్గేలా లేవు. రాబోయే రోజుల్లో ఇంటి కాపలాకి ఒకటి, పనిమనిషిలా మరొటీ, పిల్లలకు తోడుగా మరోటీ... ఇలా మన ఇళ్లలో రోబోలు రావచ్చు. ఇక పరిశ్రమల్లో యాంత్రిక పనులు చేయడానికి వాటి ఉపయోగం ఎలాగూ ఉండనే ఉంది. సైన్యం, పోలీసు వ్యవస్థల్లో కూడా రోబోలు చేరి శాంతి భద్రతలు కాపాడతాయేమో! ★

తెలుసా!



పదకొండేళ్ల తల్లి

ఒక్కోసారి మనం వింటున్నది...కంటున్నది నిజమేనా అన్న అనుమానం వస్తుంది. ఓ పక్కన నిజమేనని తెలుస్తున్నా...నమ్మలేం. అలాంటిదే ఈ వార్త. 11 ఏళ్లకే తల్లి కావడమేంటి? ఆడుతూ పాడుతూ తిరిగే వయసులో ఉన్న తనకు పాప. ఆమె పేరు కొర్దేజా జెల్యకోవా. ఆమెది బల్గేరియాలోని స్లివెన్. "నేను బొమ్మలతో ఆడుకోను. నాకిప్పుడు కొత్త బొమ్మ వచ్చింది" అని ఆమె గర్వంగా చెప్తోంది. పైగా ఓ పాపకు తల్లి కావడం ఆశ్చర్యంగానూ, కొత్తగానూ వుందంటోంది. కొర్దేజా తన 11వ పుట్టినరోజు జరిగిన రెండు నెలలకే గర్భవతైంది. ఆమె జెలియాజ్‌కొ దిమిత్రొవ్‌ని చర్చిలో పెళ్లి చేసుకుంది. ప్రస్తుతానికి ఆయన శ్రీకృష్ణజన్మస్థానంలో ఊచలు లెక్కబెడుతున్నాడులెండి. మరి ఇలాంటి పనులకు పాల్పడినవారిని వుంచే చోటు అదేకదా. ఆ మధ్య ఓ మైనర్ పిల్లవాడు కూడా తండ్రయ్యాడని పత్రికల్లో చదివాం. ఇలాంటి వార్తలు చదివినప్పుడంతా... మనం ఎటువైపు వెళ్తున్నాం? అన్న ప్రశ్న ఉదయించడం సహజం. టీవీలు, సినిమాల్లో చూపించే పచ్చి శృంగారం... పబ్బుల సంస్కృతి పసిపిల్లల మెదళ్లను ఇలా విషతుల్యం చేస్తున్నాయనడంలో సందేహమే లేదు.

రబ్బర్‌బ్యాండ్ బంతి

వాల్ అనే ఆయన రబ్బర్ బాండులతో ఒక బంతిని తయారుచేశాడు. దానిదేముంది చిన్నపిల్లలు కూడా చేస్తారు కదా అనుకుంటున్నారా? అంత చిన్నదైతే మేం కూడా వదిలేసేవాళ్లం. కానీ అది ఆరడగుల పైనే ఉంది తెలుసా? అంతేకాదండోయ్ దీనితో ఆయన పేరు గిన్నిస్ రికార్డులోకెక్కింది. మరో విషయమేమిటంటే ఫ్లోరిడాలోని మ్యూజియం వాళ్లు దాన్ని చాలా పెద్ద మొత్తానికి కొనుక్కున్నారు. ఆయనకు దీన్ని చేయాలనే ఆలోచన ఆరు సంవత్సరాల క్రితమే టెలివిజన్‌లో ఓ కార్యక్రమం చూసినప్పుడు వచ్చింది. దాన్ని ఒరిగాన్ అనే ఆయన చేశారు. అప్పుడు దాన్ని ఒర్లాండోకు చెందిన రిప్లేస్ బిలీవ్ ఇట్ ఆఫ్ నాట్ మ్యూజియం వాళ్లు కొన్నారు. దాని కోసం 1,75,000 రబ్బరు బాండ్లు ఉపయోగించారు. అప్పుడు ఇదే ప్రపంచంలో అతి పెద్ద రబ్బర్‌బ్యాండ్ బంతిగా నమోదైంది.



నీళ్లల్లో పోటీ

విదేశాలలో విచిత్రమై పోటీలు పెడుతుంటారు. అయితే అందులోకూడా ఎప్పుడూ ఏదోఒక కొత్త ఒరవడిని సృష్టించి అందరినీ అబ్బురపరచాలని తాపత్రయ పడుతుంటారు. రాళ్లపైనా, చెక్కలపైనా, కూరగాయలపైనా, బియ్యపు గింజలపైనా చిత్రాలను చెక్కడం మనకు తెలుసు. అయితే మనం చెప్పుకుంటోంది గుమ్మడికాయలపైన చిత్రాలను చెక్కేపోటీ గురించి. అందులో కొత్తదనం ఏముందనకుంటున్నారా? నీళ్ల అడుగు భాగాన గుమ్మడికాయ మీద చిత్రాలను చెక్కాలి. ఫ్లోరిడాలో ఇటీవల ఈ విచిత్రమైన పోటీని నిర్వహించారు. వీటిని ప్రతి సంవత్సరం హాలోవీన్‌కు ముందు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో పాల్గొనాలంటే గజఈతగాళ్లై ఉండాలి మరి.

బ్రెడ్ బూట్లు

ఎప్పుడూ చూసి వుండరు. కనీసం విని కూడా వుండరు. కానీ ఇప్పుడు నిజంగా బ్రెడ్ బూట్లు మన కళ్ల ముందున్నాయి. కావాలంటే కొనుక్కోవచ్చు. కాకపోతే ధరే అదిరిపోతుంది. ఎంతంటే... ఒక్కో జత బూట్లు 22 యూరోలు మాత్రమే. పైగా షిప్పింగ్ చార్జీకి మరో 5 యూరోలు ఖర్చు చేయాల్సి వుంటుంది. మరి వాటిని కొనాల్సింది డా డా డా స్టూడియో నుంచి కదా. అక్కడి నుంచి ఒడలో తెచ్చుకోవడానికి ఆ మాత్రం ఖర్చవదూ! అయితే తమాషా ఏంటంటే వీటిని ఇంత ఖర్చుపెట్టి కొనుక్కున్నా వేసుకోవడానికి పనికిరావు. జస్ట్ తమాషాగా ఎవరికైనా బహుమతి ఇవ్వడానికి మాత్రమే ఉపయోగపడతాయి. అన్నట్టు వీటిని రూపొందించింది మాత్రం ఇద్దరు కవలలు.



తయారుచేసే విధానం:

ఆలుగడ్డ పైభాగాన్ని చాకుతో తీసేయాలి. ఇప్పుడు దీనిలోపల పెద్ద రంధ్రం చేసుకోవాలి. చార్టు మీద కళ్లు, ముక్కు, నోరు గీసుకోవాలి. దీన్ని కత్తిరించి ఆలుగడ్డ మీద అతికించాలి. ఇప్పుడు బంగాళదుంప లోపలి గుంటలో దూది ముద్దలను నింపాలి. ఆ దూదిని కొంచెం తడిపి దానిలో ముల్లంగి విత్తనాలను/వడ్ల గింజలను చల్లాలి. ఇప్పుడు టూత్‌పిక్స్ తీసుకొని ఆలూకు మూడువైపులా గుచ్చాలి. దీన్ని ఒక కప్పులో పెట్టి కిటికీ దగ్గర వుంచాలి. అయితే నేస్తాలూ! ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఒకటుంది. కొన్ని రోజుల వరకూ దూదిని తడుపుతూ ఉండాలి. దీనివల్ల ఆ విత్తనాలు మొలకెత్తి పచ్చగా ఉంటుంది. ఇప్పుడు బంగాళదుంప చూడ్డానికి ఎలా వుందో చెప్పండి? ఆ... ఆకుపచ్చ జుట్టు అబ్బాయిలాగా! దీన్ని మీరు కూడా సులభంగా చేసేయొచ్చు. ఎందుకంటే దీన్ని తయారుచేయడానికి ఉపయోగించే వస్తువులన్నీ మీకు అందుబాటులోనే వుంటాయిగా. అందుకన్నమాట. మరైతే ఆలస్యం ఎందుకంట! మొదలెట్టండీ.

ఆకుపచ్చ జుట్టు అబ్బాయి



హాయ్ చిన్నారులూ... ఇవాళ మీ ముందుకు ఓ అల్లరి పిల్లోడు వచ్చాడు. వాడి జుట్టు మన వెంట్రుకల్లా నల్లగా వుండదు! ఆకుపచ్చగా వుంటుంది. అన్నట్టు ఆకుపచ్చ జుట్టు వుంటే భలే తమాషాగా వుంటుందికదూ. ఇవన్నీ చెప్తోంటే... ఆ అబ్బాయిని మీ అల్మారాలో పెట్టుకోవాలనిపిస్తోందికదూ. అందుకే ఎలా చేయాలో, అందుకు ఏమేం కావాలో.... ఇప్పుడు చెప్పేసుకుందాం.

కావలసిన వస్తువులు:

ఆలుగడ్డ, దూది, ముల్లంగి విత్తనాలు/వడ్లు, చార్టు, గమ్, కత్తెర, చాకు, టూత్‌పిక్స్ (పళ్లు శుభ్రంచేసుకునే పుల్లలు), కప్పు.

దారి చెప్తే పోలా...





ఫ్రెండ్స్... పైనున్న బొమ్మ బాగుంది కదూ. దానికి రంగులు అద్ది మరింత అందంగా చేద్దామా. ఆ బొమ్మలో అంకెలు వున్నాయి కదూ. ఒక్కో అంకెలో ఒక్కో రంగు నింపండి. ఆ రంగులేంటో చూద్దామా...1. చాక్లెట్ రంగు, 2.ఆకుపచ్చ, 3.గులాబీ రంగు, 4. ఆరంజి రంగు, 5. ఎరుపు, 6. నీలం, 7. పసుపు.

సంతకం

మైఖేల్ జాక్సన్



పదాలు రాస్తారా?

పిల్లలూ... కింద కొన్ని బొమ్మలు, వాటి పక్కనే గళ్లు కూడా వున్నాయి. అంకెల ప్రకారం దేనికి సంబంధించిన గళ్లలో ఆ పేర్లను రాసేయండి.



జవాబు : horse,onion, lion, lip, axe, nib, dice.

తేడాలు కనిపెడదాం

నేస్తాలూ... పక్కనున్న రెండు బొమ్మలు ఒకేలా వున్నా వాటిలో మూడు తేడాలు వున్నాయి. అవేంటో చిటికెలో కనిపెట్టి చెప్పండి.

జవాబు : 1. కప్పు మీద వున్న డిజైన్, 2. టేబుల్‌పైన వున్న బొమ్మ, 3. అమ్మ గౌను మీద వున్న పూలు.

కిషన్ రెండో సిన్మా తీస్తున్నాడోచ్!

హాయ్ నేస్తాలూ! మీకు కిషన్ గుర్తున్నాడా! అదేనర్రా అతి చిన్న దర్శకుడు. పదేళ్లకే సినిమా తీసిన పిడుగు. గుర్తొచ్చాడా! హమ్మయ్య. ఆ పిడుగే మళ్లీ సినిమా తీయబోతున్నాడంట. మరి ఆ వివరాలేంటో తెల్సుకుందామా!

ఇప్పుడు కిషన్‌కు 14 సంవత్సరాలు. తన మూడవ ఏట నుంచే సినిమాలలో నటించడం మొదలుపెట్టాడు. ఇప్పటి వరకూ 30కి పైగా సినిమాలలోనూ, 300 టీవీ సీరియళ్లలోనూ నటించాడు. తన 10వ సంవత్సరంలోనే 'కేర్ ఆఫ్ ఫ్లాట్‌ఫామ్' అనే సినిమాకు దర్శకత్వం వహించాడు. ఇప్పుడు తన రెండో సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అది టీనేజర్లకు ఎదురవుతున్న సమస్యల గురించి. తొలి సినిమా వీధి పిల్లల మీద తీశాడు. వారు తమకు ఎదురయ్యే కష్టాలను అధిగమించి ఎలా చదువుకుంటారనేదే చిత్ర కథాంశం. కన్నడంలో తీసిన ఈ చిత్రం పలు భాషల్లోకి అనువదించారుకూడా. ఆ సినిమాను అందరూ మెచ్చుకున్నారు. ప్రపంచ నలుమూలల నుంచి అనేక అవార్డులు కూడా వచ్చాయి. కిషన్ తనకు 7 సంవత్సరాలున్నప్పుడు నాన్నతో కలిసి వెళ్తున్నప్పుడు వీధిబాలలను చూశాడు. వాళ్లందరూ బడికెళ్లి చదువుకునే వయసున్న పిల్లలే. కానీ వారిని చదివించే ఆర్థిక స్థోమత వాళ్ల అమ్మానాన్నలకు లేదు. వాళ్ల గురించి తండ్రి చెప్పిన విషయాలు ఆ చిన్నారి కిషన్‌ను కదిలించాయి. వారి జీవితాల మీద సినిమా తీయాలనుకున్నాడు. తీశాడు. ఆ చిట్టి బుర్రలో ఎంత గొప్ప ఆలోచన వచ్చిందో కదా! ఈ చిత్రంలో జాకీష్రాఫ్, సౌరబ్ శుక్ల వంటి ప్రముఖ తారలు నటించారు. వారితో చేయడం కిషన్‌కు చాలా ఆనందాన్నిచ్చింది. నిజానికి పిల్లలు సినిమాలలో నటించడమే కష్టం. మరి వాటికి దర్శకత్వం వహించడం చాలా కష్టం, అదీ అంత చిన్న వయసులో. తాను నటించేప్పుడు నటన గురించే కాక దర్శకత్వం గురించి డైరెక్టర్లతోనూ, సహదర్శకులతోనూ, కెమెరావాళ్లతోనూ మాట్లాడి ఆయా రంగాలకు సంబంధించిన విషయాలు తెలుసుకునేవాడు. అదే సినిమా తీయడానికి చాలా ఉపయోగపడింది.

'ఈ పనుల్లో బిజీగా వుంటే మరి చదువు సంగతో!' అనుకుంటున్నారా! అటు సినిమాలను, ఇటు చదువును చక్కగా సమన్వయపరుచుకుంటున్నాడు కిషన్. తాను స్కూలుకు వెళ్లని రోజు జరిగిన పాఠాలను తన స్నేహితులను గానీ, టీచర్లనుగానీ అడిగి తెలుసుకుంటాడు. పదవ తరగతికొచ్చాక దర్శకత్వానికి కొంతకాలం సెలవు ప్రకటిద్దామనుకుంటున్నాడు కిషన్. అయితే ఆ తర్వాత మాత్రం హాలీవుడ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరి శిక్షణ పొందాలనుకుంటున్నాడు. ఇంతకీ కిషన్‌కి ఇష్టమైన డైరెక్టర్ ఎవరనుకుంటున్నారు! మరెవరో కాదు!! స్టీఫెన్ స్పీల్‌బర్గ్!!! ఆయన సినిమాలనుంచి బోలెడంత స్ఫూర్తి పొందానంటాడు కిషన్. ఆయన సినిమా తీసే విధానం ఈ చిన్నోడికి ఎంతగానో నచ్చుతుందంట. ప్రస్తుతానికి తన రెండవ సినిమాకు అవసరమైన కథ, మాటలు... వంటివి సిద్ధం చేసుకోవడంలో యమా బిజీగా వున్నాడు. అన్నట్టు సినిమా విజయం సాధించాలంటే కథ బాగుండాలంటాడు కిషన్. మంచి సినిమా తీయాలంటే మంచి కథ వుండాలి. ఎంత మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినా కథలో పట్టు లేకపోతే అది తుస్సుమంటుందంటాడు. కిషన్ చెప్పింది నిజమేకదా. అన్నట్టు తన రెండవ సినిమా కూడా విజయం సాధించాలని, ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించాలని, అవార్డులు సాధించాలని కోరుకుందామా!



దేశదేశాల్లో పెళ్లి వేడుకలు

పెళ్లి...

రెండక్షరాల ఈ మాట వింటే చాలు... తలుచుకుంటే చాలు ఓ మనోజ్ఞదృశ్యం మనసులో ఆవిష్కృతమౌతుంది. పచ్చని గడపలు, మామిడి తోరణాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు, సిగ్గులొలుకుతూ సుందర స్వప్నాల్లో తేలియాడే వధూవరులు, పిల్లల కేరింతలు, పెద్దల ఆశీస్సులు, షడ్రసోపేతమైన భోజనాలు... ఒకటా... రెండా... ఎన్ని పనులు? ఎన్ని వేడుకలు? ఎన్ని ముచ్చట్లు? పెళ్లంటేనే ఇరువురి జీవితాలను కలిపే ఓ ముచ్చట... ఒక ఆనందం. ఓ సంయోగం. ఒక అపూర్వ, అనిర్వచనీయ అనుభూతి.

దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ వివాహ వ్యవస్థ ఉంది. కాకపోతే పెళ్లిళ్లు ఒక్కో దేశంలో ఒక్కోవిధంగా జరుగుతుంటాయి. వారివారి సంప్రదాయాల, విశ్వాసాల ప్రకారం పెళ్లి జరుగుతుంది. వధూవరులను ఎంపిక చేసుకోవడం, ఓ పద్ధతి ద్వారా స్త్రీపురుషులను పెళ్లితో కలిపి భార్యాభర్తలను చేయడం ప్రతిచోటా ఉంది. మరి వివిధ దేశాల్లో పెళ్లి సందడి ఎలా ఉంటుందో ఈ వారం అట్టమీద కథ ద్వారా తెలుసుకుందామా?

రష్యాలో ...

- కె.చరిత

మనపొరుగు దేశమైన నేపాల్‌లో వివాహ పద్ధతులు భారతీయ సంప్రదాయాన్ని పోలి ఉంటాయి. అయితే పెళ్లి తంతు రకరకాలుగా జరుగుతుంది.

నేపాల్ పెళ్లి సందడి

నేపాల్‌లో కూడా మనలాగే పెళ్లిళ్ల పేరయ్య ద్వారా వివాహాలు నిశ్చయించుకుంటారు. ఇరు కుటుంబాల వారు కలిసి మాట్లాడుకుని ఒక నిర్ణయానికొస్తారు. అమ్మాయి, అబ్బాయి తమకు ఆ పెళ్లి ఇష్టమో కాదో స్పష్టంగా చెప్పాల్సి ఉంటుంది. ఒక వివాహకార్యక్రమం మొదలయ్యే విధానం చూద్దాం. పెళ్లి కొడుకు తరపు వారు ఊరేగింపులాగా పెళ్లి కూతురి ఇంటికి వస్తారు.

ఆ తర్వాత పెళ్లికూతురు అతడి నుదుటిపై తిలకం దిద్ది, మెడలో గరికతో చేసిన దండ వేస్తుంది. పెళ్లికూతురిని, పెళ్లికొడుకుని మండపంలోకి బుట్టలో పెట్టుకునిగాని గుర్రంపై కూర్చోబెట్టిగాని (కారులోనైనా) తీసుకొస్తారు. ఇది వారి ఆర్థిక స్థోమతనుబట్టి ఉంటుంది. వెంట పంతులుగారు కూడా వుంటారు. పెళ్లికూతురు ఎరుపు చీర కట్టుకుని, నగలు పెట్టుకుంటుంది. ముఖం మీద ఎర్రటి మేలిముసుగు వేసుకుంటుంది. పంతులుగారు మంత్రాలు చదువుతూ 'ఆ పెళ్లి ఇష్టమేనా?' అని ఇద్దరినీ అడుగుతారు. వధువు అంగీకారం తెలిపాక వరుడు అమ్మాయి నుదుటి మీద కుంకుమ దిద్దుతాడు. దీంతో వారికి పెళ్లయినట్టు లెక్క. పెద్దలు కుంకుమ కలిపిన అక్షింతలు చల్లి వారిని ఆశీర్వదిస్తారు. నూతన వధూవరులు అబ్బాయి కుటుంబంలోనే కాపురం పెడతారు.

చైనాలో ...

బంగ్లాదేశ్ పరిణయం

ఇక్కడ పెళ్లి కార్యక్రమాలు మూడు రోజులపాటు జరుగుతాయి. వీరికి 'పెళ్లి' అనేది చాలా ప్రత్యేకమైంది. పవిత్రమైంది. ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకుంటారు. వివాహ నిశ్చితార్థం సందర్భంగా పంతులుగారు వధూవరుల పూర్వీకుల గురించిన వివరాలు పూర్తిగా అడిగి తెలుసుకుంటారు. అంటే అటు ఏడు తరాలు.... ఇటు ఏడు తరాల వివరాలు పరిశీలిస్తారన్న మాట. వారికి వరుస కుదురుతుంది అనుకుంటేనే రెండువైపుల నుంచీ ఆమోదముద్ర పడుతుంది. పెద్దల పాదాలకు నమస్కరించి పెళ్లికూతురు, పెళ్లికుమారుడు వెలకట్టలేని ఆశీర్వాదాలు, విలువైన బహుమతులు అందుకుంటారు. పెళ్లికి ఒక్కరోజు ముందు ఇద్దరూ కలిసి పూర్వీకులకు పూజ చేస్తారు. ఈ కార్యక్రమానికి బంధువులంతా హాజరౌతారు. పెళ్లి రోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం లోపు వధూవరులకు పసుపు, నూనె పట్టించి స్నానాది కార్యక్రమాలు పూర్తి చేస్తారు. పెళ్లి కుమార్తెకు ధగధగలాడే బట్టలు కట్టి ముసుగు వేస్తారు. చక్కగా అలంకరించిన మండపంలో దండలు మార్చుకోవడంలో వివాహం జరుగుతుంది. వివాహానంతర కార్యక్రమాల సంగతి చెప్పేదేముంది.

అమెరికా మ్యారేజ్

అమెరికాలో పెళ్లిళ్లు సాధారణంగా చర్చిలో జరుగుతాయి. ఇరు కుటుంబాల వారు, మిత్రులు వివాహానికి హాజరౌతారు. నలుపు, నీలి రంగు కోటు వేసుకున్న అబ్బాయి, పూలు, శ్వేతవస్త్రాలు ధరించిన అమ్మాయి ఉంగరాలు మార్చుకుంటారు. అయితే దీనికి ముందు పెళ్లి పెద్ద ఆహ్వానితులను వారి వివాహానికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నాయేమోనని అడుగుతారు. వారి నుంచి సానుకూల స్పందన వచ్చాకే వధూవరులు ఉంగరాలు మార్చుకుంటారు. దీంతో వారిరువురూ జీవిత భాగస్వాములైనట్టు. నూతన దంపతులు కేక్ కత్తిరించి ఆహ్వానితులకు అందించడంతో పెళ్లి తంతు ముగుస్తుంది. చర్చినుంచి వెళుతున్న దంపతుల మీద బంధుమిత్రులు బియ్యం, గోధుమలు చల్లుతారు.

దండల పెళ్లి

ఇప్పటివరకు పలుదేశాల పెళ్లి సందడుల గురించి చెప్పుకున్నాం. అయితే పలువురు అభ్యుదయవాదులు ఆచరిస్తున్న దండలపెళ్లిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ పెళ్లిలో పురోహితుడు వుంటాడుగానీ మనకు అర్థంకాని మంత్రాలు చదవడు. మనందరం మాట్లాడుకునే వాడుక భాషలో పెళ్లి జరిపిస్తాడు. నూతన వధూవరులు ఏవిధంగా కలిసిమెలసి జీవించాలో, కష్టసుఖాల్లో ఎలా పాలుపంచుకోవాలో, సమాజంకోసం తమ వంతు కృషి ఎలా చేయాలో చెప్తాడు. పైగా ఈ వివాహం ఇద్దరికీ అనువైన సమయంలో, అనువైన చోట ఏర్పాటు చేసుకుంటారు. అర్ధరాత్రి, అపరాత్రి ముహూర్తాలుండవ్. అప్పులపాలై జీవితాంతం బాధపడే ఖర్చులుండవ్. బంధుమిత్రుల సమక్షంలో నిరాడంబర వాతావరణంలో దండలు మార్చుకోవడంతో ఇద్దరూ దాంపత్య జీవితంలోకి అడుగెడతారు. మతాచారం ప్రకారం జరిగే పెళ్లిళ్లలో పురుషుడి ప్రాధాన్యత ఎక్కువ. దండల పెళ్లిలో ఇద్దరికీ సమానహోదా వుంటుంది. సంఘసంస్కరణల్లో భాగంగా బాల్యవివాహాల రద్దు, వితంతు వివాహాలు, దండల పెళ్లిళ్లను ప్రోత్సహించిన ఘనత కమ్యూనిస్టులది. వినిమయ సంస్కృతి, అనవసరపు ఖర్చు, ఆడంబరాల ప్రభావం ఈ పెళ్లిలో కనిపించదు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, లీల వంటి ఎందరో నాయకులు, అభ్యుదయభావకులు ఈ దండలపెళ్లితోనే ఒకటయ్యారు. ఆదర్శదంపతులుగా పేరొందారు. అన్ని విధాలా శ్రేయస్కరమైనవి ఈ దండల పెళ్లిళ్లు.



అదో నమ్మకం...

ఫ్రాన్స్‌లో పెళ్లయిన వెంటనే వధూవరులను ఇంటికి తీసుకొచ్చి బ్రెడ్‌ముక్కను తినిపిస్తారు. అలా చేస్తే వారికి భవిష్యత్తులో ఎప్పటికీ తిండికి లోటు ఉండదని నమ్మకం. ఆ తర్వాత పెళ్లికూతురిని వంటగదిలోకి తీసుకెళ్లి సూపులో ఉప్పు వేయిస్తారు. ఆ రోజు నుంచి ఆమె గృహిణి అయినట్టు లెక్క. జర్మనీలో పెళ్లికి ముందురోజే పెళ్లికూతురి వస్తువులన్నీ అత్తారింటికి చేర్చుతారు. వాటిలో ఉయ్యాలకూడా ఉంటుంది. అందులో రహస్యంగా ఒక బొమ్మను ఉంచుతారు. అంతేకాదు పెళ్లి ఎలాంటి ఆటంకం లేకుండా సవ్యంగా జరగాలని పెళ్లి కూతురి తల్లి తన కూతురి కాలి బూటులో ఉప్పు పెడుతుంది. ఫిన్‌లాండ్‌లో పెళ్లికూతుళ్లు పెళ్లికి ముందు ఖాళీ సంచులను తీసుకుని బంధుమిత్రులందరి ఇళ్లకు వెళ్లి బహుమతులు సేకరిస్తారు. పోలండ్‌లో వివాహానికి వచ్చిన వారంతా వధూవరుల దుస్తులకు నోట్లను గుచ్చి వెళ్తారు. కొత్త ఇంటి అవసరాలకు ఆ డబ్బు పనికొస్తుందని వారి భావన.

జపాన్ పెళ్లి

జపనీయుల వివాహ పద్ధతులు పాశ్చాత్య సంస్కృతితో మేళవించి ఉంటాయి. వీరి వివాహాలు ఎక్కువగా షింటో పద్ధతిలో దేవాలయాల్లో జరుగుతాయి. ముందుగా వధూవరులు ఆలయానికి వెళ్లి 'సకాకి' మొక్కను దేవుడికి సమర్పిస్తారు. షింటో మతపెద్ద పెళ్లి జరిపిస్తారు. నూతన వధూవరులు 'కిమెనోస్' అనే వస్త్రాలు ధరించి ఎదురెదురుగా కూర్చొని బియ్యంతో చేసిన మద్యం సేవిస్తారు. అదీ తొమ్మిది గుటకల్లో తాగేస్తారు. మొదటి గుక్క పూర్తయితే చాలు. వారు దంపతులైనట్టు లెక్క. వివాహానంతరం జరిగే విందుకు వధువు ఎరుపు వస్త్రాలు మార్చుకుని పాశ్చాత్య సంప్రదాయ బట్టలు వేసుకుని వస్తుంది. అతిథులంతా వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేస్తారు. పెళ్లికి వచ్చిన వారంతా బియ్యంతో చేసిన మద్యం సేవిస్తారు. పెళ్లికి ముందు మూడు నెలల జీతాన్ని పెళ్లికొడుకు తల్లిదండ్రులకు ఇవ్వడం ఇక్కడి సంప్రదాయం.

చైనా పెళ్లి సందడి

ఇక్కడ చాలా జాగ్రత్తగా ముహూర్తాలు నిర్ణయిస్తారు. పెళ్లికొడుకు, పెళ్లి కుమార్తె తప్పని సరిగా వేర్వేరు తేదీలలో జన్మించి ఉండాలి. పెళ్లి రోజు పెళ్లికూతురికి ద్రాక్షరసంతో స్నానం చేయించడం ఆచారం. ముహూర్తానికి ముందు పెళ్లికొడుకు, పెళ్లి కూతురు మోకాళ్లమీద కూర్చుని తమకు కాబోయే అత్తమామలకు టీ అందించి మరీ వారి అంగీకారం పొందుతారు. ఎరుపు ప్రేమకు, సంతోషానికి చిహ్నం లాంటింది. అందుకే వధువు ఎరుపు రంగు

దుస్తులు ధరిస్తుంది. అదేవిధంగా పెళ్లిపత్రికలు, బహుమతుల కవర్లు కూడా ఎరుపు రంగులోనే ఉంటాయి.

వివాహ సమయంలో వధువును ప్రత్యేకంగా అలంకరిస్తారు. బట్టల విషయంలోనే కాదు. కేశాలంకరణకు కూడా చాలా ప్రాధాన్యత ఉంటుంది. వధువుకు ద్రాక్షరసం కలిపిన నీళ్లతో స్నానం చేయిస్తారు. ఆమె జుట్టుకు కావాల్సిన విధంగా అలంకరించడానికి వీలుగానే ఈ తతంగం ఉటుందక్కడ. పెళ్లి కూతురుకు డ్రెస్సు మొదలుకొని, బూట్ల వరకు అన్నీ ఎరుపు రంగువే ఉపయోగిస్తారు.

వివాహమయ్యాక భూమికి, పెద్దలకు, దేవతలకు, వారి వంటింటి దైవమైన టిసావో-చూన్‌కు ప్రార్థన చేస్తారు. ఈ తతంగం తర్వాత పెళ్లికొడుక్కి టీ ఇస్తారు. ఇందులో రెండు తామరపువ్వు విత్తనాలు లేదా ఎండు మిరపకాయలు వేసి తయారు చేస్తారు. పెళ్లయ్యాక ఇద్దరికీ పూలబొకేలు అందిస్తారు. విందులో డ్రాగన్, రొయ్యల వంటకాలు అనేక రకాలు వడ్డిస్తారు. భోజనాలు చేసేటప్పుడు దంపతులిద్దరూ ప్రతి టేబుల్ దగ్గరకెళ్లి ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించి, పెళ్లికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తారు.

కొరియా పెళ్లివిధానం

ఇక్కడి పెళ్లి సంప్రదాయాన్ని 'పేబాక్ సెర్మనీ' అంటారు. వధూవరులు

థాయ్‌లో పెళ్లివేడుక...

కొరియన్ సంప్రదాయ దుస్తులు 'హన్‌బాక్' వేసుకుంటారు. పెళ్లికూతురు స్లీవ్‌లెస్ జాకెట్ వేసుకుంటుంది. ఇది పొట్టిగా ఉంటుంది. దీనిని చోగోరి అంటారు. అయితే బాగా పొడవాటి పడవ ఆకారపు బూట్లు వేసుకుంటుంది. అలాగే పెళ్లికొడుకు పొట్టి చేతుల షర్ట్, ట్రౌజర్స్, కోటు వేసుకుంటాడు. పెళ్లి సమయంలో ఇరువురు మూడు స్పూన్ల అన్నం తింటారు. ఆ క్షణం నుంచి ఇద్దరూ కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటామని వాగ్దానం చేయడం దానివెనుకున్న ఉద్దేశం. వివాహం తర్వాత రిసెప్షన్ ఉంటుంది. ఈ కార్యక్రమంలో వరుడు కనుక బాగా నవ్వితే వారికి అబ్బాయి పుడతాడని విశ్వసిస్తారు.

రష్యా పెళ్లితంతు

వధువు నీలిరంగు బట్టలు వేసుకుంటుంది. వివాహం చాలా సాధారణంగా జరుగుతుంది. ఇద్దరూ చర్చిలో కొవ్వొత్తులు వెలిగించి పెళ్లి చేసుకుంటారు. ఉంగరాలు మార్చుకునే తంతు వీరికి కూడా ఉంటుంది. దంపతులకు మిత్రులు పూలగుత్తులిచ్చి శుభాకాంక్షలు చెప్తారు. వధువు పెళ్లికాని తన స్నేహితుల మీదకు ఆ పూలగుత్తులు విసురుతుంది. వధూవరులు ఎప్పుడూ సిరిసంపదలతోనూ, ఆయురారోగ్యాలతోనూ వర్ధిల్లాలని కోరుకుంటూ వారికి బ్రెడ్, సాల్ట్ ఇస్తారు. విచిత్రమేమంటంటే రిసెప్షన్ రెండు రోజులపాటు జరుగుతుంది. కొందరి ఆచారం ప్రకారం వధూవరులిద్దరూ ఎర్రటి తివాచీ మీద నిలబడి ఉంటారు. 'రెడీ' అనగానే ఇద్దరు కార్పెట్ మీద ఈ చివరి నుంచి ఆ చివరకు పరిగెడతారు. ఈ పందెంలో ఎవరు నెగ్గితే వారికి ఇంటి నిర్ణయాలు తీసుకునే అధికారం వస్తుంది.

థాయ్‌లాండ్ పెళ్లి

పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారుడు పెళ్లి రోజున సన్యాసుల దగ్గరికొచ్చి వంట చేసి పెడతారు. వారు దాన్ని ఆరగించి ఆశీర్వదిస్తారు. వధువు, వరుడు చేతులు పట్టుకుంటే పెద్దలు వీరి చేతులను నీటితో నిండిన శంఖంలో ముంచుతారు. ఇలా చేస్తే అంతా శుభం జరుగుతుందని వారి విశ్వాసం.

హాంకాంగ్ పరిణయం

వీరి వివాహం చైనీస్ సంప్రదాయాలలో చేయడం చాలా వింతగా ఉంటుంది. పెళ్లిళ్లు ఎక్కువగా ఆదివారాల్లో జరుగుతాయి. వధువు సంప్రదాయకమైన శ్వేత వస్త్రాలు ధరిస్తుంది. వరుడు టుక్సెడో వేసుకుంటాడు. అయితే తమాషా ఏంటంటే ... పెళ్లి తంతులో భాగంగా పెళ్లి కూతురు ఉదయం, మధ్యాహ్నం పెళ్లి కుమారుడి ఇంటికెళ్లి పెద్దలకు సేవ చేసుకోవాలి.

చదివారుగా... పెళ్లిళ్లు ఎన్నిరకాలుగా చేసుకుంటారో! మనం ముందే అనుకున్నట్లు ఒక్కో దేశంలో ఒక్కోలా ఉంది పెళ్లితంతు. అయినప్పటికీ అన్ని రకాల పెళ్లిళ్లలోనూ దాగివున్న సత్యం మాత్రం ఒక్కటే. నూతన వధూవరులిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ... ఒకరి పట్ల ఒకరు విశ్వాసాన్ని కలిగి ఉంటూ కష్టసుఖాలను పంచుకుంటూ చివరికంటూ కలిసిమెలిసి బతకాలన్నదే ఆకాంక్ష. ఆశీస్సు. ★

మన దేశంలో ఇలా...

ఆడపిల్ల పెళ్లి శుక్రవారం చేయడానికి భారతదేశంలో పెద్దగా ఇష్టపడరు. ఎందకంటే ఆరోజున అమ్మాయిని సాగనంపడమంటే లక్ష్మీదేవిని పంపడంగానే భావిస్తారు. అందుకే వారంలో ఏరోజైనా ముహూర్తం పెట్టుకుంటారుగానీ శుక్రవారం మాత్రం పెట్టుకోరు. పంజాబ్‌లో బంధువులంతా చేరి అమ్మాయికి పసుపు రాసే వేడుక జరిపిన తర్వాత మొదలుకొని పెళ్లయ్యేవరకు పెళ్లికూతురు ఓ చురకత్తిని తనతోపాటు వుంచుకుంటుంది. అది దుష్టశక్తుల చూపు పడకుండా కాపాడుతుందని పంజాబీల విశ్వాసం. ✿మార్వాడీలలో పెళ్లయిన తర్వాత నెల రోజుల వరకూ పెళ్లికూతురు ఎరుపు, పసుపు, నారింజ రంగు దుస్తుల్నే ధరించాలి. దుష్టుల చూపు ప్రసరించకుండా ఆ రంగులు రక్షిస్తాయని నమ్మకం. ✿రాజస్థాన్‌లోని శ్రీమాలి బ్రాహ్మణుల్లో పెళ్లికూతురును గుర్రం మీద ఎక్కించి ఊరేగింపుగా పెళ్లిమండపానికి తీసుకొచ్చే పద్ధతి వుంది. ఆమె గుర్రం వెనక బంధువులంతా నడుచుకుంటూ వస్తుంటారు. సాధారణ ఆచారాలకు మారుగా వీరిలో వింత సంప్రదాయం మరోటి వుంది. పెళ్లికూతురి తల్లి, పెళ్లికొడుకు తల్లి ముందుగా దండలు మార్చుకుని అగ్నిహోత్రం చుట్టూ నడుస్తారు. ఆ తర్వాతే వధూవరుల పెళ్లి జరుగుతుంది. ✿పెళ్లయ్యాక అత్తారింటికి వచ్చే సింధీ అమ్మాయి గుమ్మం దగ్గరే ఆగి తన తలమీద పెట్టుకుని తెచ్చిన కుండలోని పాలను తీసుకుని ఇల్లంతా చిలకరిస్తుంది. ✿ కర్నాటకలో పెళ్లికూతురు అత్తారింట్లోకి ప్రవేశించే ముందు గడపమీద వున్న బియ్యం చెంబుని కాలితో లోపలికి తన్ని అడుగుపెడుతుంది. తర్వాత దేవుడి గదికి ఇరుపక్కలా చందనం నీళ్లతో ముంచిన అరచేతుల్ని అచ్చుగా వేస్తుంది.

బంగ్లాదేశ్‌లో పెళ్లి వేడుక...

ఆరోగ్యం

తలనొప్పికి ఎన్ని కారణాలో...



తలనొప్పి కూడా ఒక జబ్బు అనుకోవచ్చు. సర్వసాధారణంగా వచ్చే ఈ తల నొప్పి వెనుక చిన్న కారణాల నుంచి ప్రమాదకరమైన కారణాల వరకూ ఉంటాయి. అవి ఏంటో ఇప్పుడు పరిశీలిద్దాం.

డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు
కన్సల్టెంట్ ఫిజీషియన్
అనంతపురం.

ఏ తలనొప్పినైనా పెయిన్ కిల్లర్‌తో సరిపెట్టడం ఆరోగ్యానికి ఎంత మాత్రమూ మంచిది కాదు. తగిన విశ్రాంతి లేకపోవడం, ఎక్కువగా మద్యం, కెఫిన్ పదార్థాలు సేవించడం, పొగతాగడం, పని ఒత్తిడి వంటివి చిన్న కారణాలు కావచ్చు. ఇదే వ్యాధిని వేరే కోణంలో చూస్తే కొన్ని ప్రత్యేక కారణాలు ఉంటాయి. అవి

మైగ్రేన్

ఈ మైగ్రేన్ తలనొప్పి మహిళల్లో ఎక్కువగా వస్తుంది. ఈ నొప్పి ప్రత్యేకత తలలో ఒక వైపు మాత్రమే వస్తుంది. ఎక్కువగా ఈ తలనొప్పి ఉదయం వేళల్లో ప్రారంభమౌతుంది. ఈ నొప్పి వచ్చే కొన్ని నిమిషాల ముందు కళ్ల ముందు రంగుల వలలా కనబడడం గానీ, తాత్కాలికంగా చూపు తక్కువవడం గానీ జరుగుతుంది. రక్తనాళాల సంకోచ, వ్యాకోచాల వల్ల ఈ తలనొప్పి వస్తుంది. చాలా మందిలో వాంతులు రావడం కూడా సహజం. ఈ వ్యాధి ప్రారంభమైన కొద్ది నిమిషాల లోపల ఎర్గాటమైన్ మాత్రను ఒకటి లేదా రెండు తీసుకోవడం ద్వారా నివారించవచ్చు. పూర్తిగా వచ్చిన తరువాత పెయిన్‌కిల్లర్లు వాడినప్పటికీ ఆశించినంత ఫలితం ఉండదు. ఈ మైగ్రేన్ తరచుగా వస్తున్నట్టయితే సోడియం వేలోపరేటు మందులు దాదాపు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా వాడవలసి ఉంటుంది. ఈ మందులు మంచి ఫలితాలను ఇస్తాయి. అశ్రద్ధ చేస్తే ఇది కాంప్లికేటెడ్ మైగ్రేన్ కాగలదు.

టెన్షన్ తలనొప్పి

మానసిక ఆందోళన వల్ల అలసట వల్ల ఈ తలనొప్పి వస్తుంది. ఈ రకమైన తలనొప్పి మధ్య వయస్కులైన మహిళలలో ఎక్కువగా వస్తుంది. ఈ తలనొప్పి తల వెనుక భాగం, మెడపైనా కేంద్రీకృతమై ఉంటుంది. సాధారణంగా వ్యక్తి అలసట చెందాక అంటే సాయంత్రం వేళల్లో గానీ, రాత్రి గానీ వస్తుంది.

క్లస్టర్ తలనొప్పి

ఈ తలనొప్పి పురుషులలో ఎక్కువగా వస్తుంది. దీని తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ తలనొప్పి ఎక్కువగా కంటి చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. ముఖం మీద చెమటలు పట్టడం, కంట్లోంచి నీరు కారడం జరుగుతాయి. కంటిపాప చిన్నదైపోయి కనురెప్పలు భారంగా వాలిపోతాయి. ఈ తలనొప్పి ఒకే రోజుకు 6 నుంచి 8 సార్ల దాకా రావచ్చు. వచ్చిన ప్రతిసారీ దాదాపు అరగంట ఉంటుంది. ఈ తలనొప్పి సాధారణమైన పెయిన్‌కిల్లర్స్‌తో తగ్గదు. తీవ్రమైన పరిస్థితిలో ఆస్పత్రిలో అడ్మిట్ చేసి ఆక్సిజన్ పెట్టి, స్టిరాయిడ్స్, ఫిట్స్ రాకుండా వాడే మందులు కూడా వాడవలసి ఉంటుంది.

బ్రెయిన్ ట్యూమర్ వల్ల

మెదడులో ట్యూమర్ ఉన్నప్పుడు వచ్చే నొప్పి అతి ప్రమాదకరమైంది. రోజు రోజుకి ఈ తలనొప్పి తీవ్రత పెరుగుతుంది. తలనొప్పి దాదాపు ప్రతి రోజూ ఉంటుంది. సాధారణ తలనొప్పిని అశ్రద్ధ చేయడం వల్ల కొందరిలో ఫిట్స్ రావడం, పక్షవాతం రావడం, అపస్మారకస్థితిలోకి వెళ్లడం కూడా జరుగుతుంది. ఇటువంటి ట్యూమర్ వల్ల వచ్చే తలనొప్పిని సిటి స్కాన్, ఎమ్ఆర్ఐ, ఇఇజి వంటి పరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. ఈ ట్యూమర్ ఎక్కడ ఉందో కనుక్కున్నాక చాలా మట్టుకు సర్జరీ ద్వారానే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

మెదడులో ఇన్‌ఫెక్షన్ వల్ల

మెదడులో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఎంతైనా ఉంది. సాధారణంగా ఇటువంటి తలనొప్పితో తీవ్రమైన జ్వరం, వాంతులు, కంటి చూపు మందగించడం, మెల్ల కన్ను రావడం వంటివి కూడా ఉంటాయి. ఒకొక్కసారి వ్యక్తి ప్రవర్తనలో మార్పు రావడంతో పాటు అపస్మారక స్థితిలోకి కూడా వెళ్లవచ్చు. ఈ విధమైన తలనొప్పిని రక్త పరీక్ష, వెన్నులోంచి "సిఎస్ఎఫ్" పరీక్ష చేసి వ్యాధిని నిర్ధారిస్తారు. యాంటీబయాటిక్స్‌తో పాటు మన్నిటల్ డెక్సామిథేన్ వంటి మందులు వాడడం ద్వారా తగ్గించవచ్చు.

సబర్కనాయిడ్ హెమరేజ్

ఇది అత్యంత తీవ్రమైన తలనొప్పి. రక్తనాళాలు చిట్లి మెదడు పొరల మధ్య రక్తం ప్రవహించడం ద్వారా ఈ నొప్పి వస్తుంది. వెంటనే చికిత్స అందకపోతే చాలా ప్రమాదం. బ్రెయిన్‌కు సంబంధించి సెరిబ్రల్ ఆంజియోగ్రఫీ చేయడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారు. తరువాత చిన్న శస్త్ర చికిత్స ద్వారా ఈ వ్యాధిని నయం చేయవచ్చు.

హైపోగ్లైసీమియా తలనొప్పి

రక్తంలో గ్లూకోజ్ 60 మిల్లీగ్రాములకు పడిపోయినప్పుడు ఈ తలనొప్పి వస్తుంది. గ్లూకోజ్ వాటర్ తాగడం వల్ల గానీ, ఏదైనా తినడం వల్ల గానీ ఈ హైపోగ్లైసీమియా తలనొప్పిని తగ్గించవచ్చు.

సెరిబ్రల్ వీనస్ త్రాంబోసిస్

మెదడుకు సంబంధించి ప్రత్యేకమైన 'వీనస్ సైనసస్'లో రక్తం గడ్డ కట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. సాధారణంగా ఈ వ్యాధి స్త్రీలలో వస్తుంది.

ట్రై జెమినర్ న్యూరాల్జియా

ట్రైజెమినర్ అనే ఒక నరం కారణంగా ఈ వ్యాధి వస్తుంది. ఈ తలనొప్పి కూడా కేవలం ఒక సగ భాగంలోనే వస్తుంది. టెగ్రాలూల్ వంటి మాత్రలు వాడడం ద్వారా దీనిని తగ్గించవచ్చు.

- కంటి చూపులో తేడా
- సైనుసైటస్
- సర్వేకర్ స్పాంటెలోషన్ వెన్నెముకలో ఎముకలు అరిగిపోవడం
- పంటిలోనూ, చెవి పరిసర ప్రాంతంలోనూ ఇన్‌ఫెక్షన్ కూడా తలనొప్పి రావడానికి మరి కొన్ని కారణాలుగా చెప్పవచ్చు.

★

ప్రాచీన కట్టడాలను చూస్తుంటే మనకు ఏదో తెలియని అనుభూతి కలుగుతుంది! 'ఆంకోర్ వాట్' ఆలయం కూడా అలాంటి ఎన్నో అనుభూతులను కలిగించే కట్టడమే. ఇది దక్షిణాసియాలోనే అతి ప్రాచీన కట్టడం. మరి ఈ ఆదివారం దాని గురించి తెలుసుకుందామా !

అతి ప్రాచీన ఆలయం ఆంకోర్ వాట్



ఈ ఆలయం మొత్తం రాతికట్టడమే. ఇక్కడ సూర్యవర్మ-2 కాలంనాటి శిల్పకళలను చూడొచ్చు.

కళ్లముందు కదలాడే పౌరాణిక గాథలు

ఆలయ గోడలపై, స్తంభాలపై రకరకాల చిత్రాలను చెక్కారు. పాలసముద్రాన్ని చిలుకుతున్న దేవతలు, రాక్షసులు, నాట్యం చేస్తున్న సుందరాంగులు, రణరంగంలో కృష్ణుడు, కౌరవులు, పాండవులు, ఆ ఆలయ ప్రాంగణంలో అక్కక్కడ కొలనులు, మార్గమధ్యలో పలకరించే సింహాలు... అక్కడ ఉన్నంత సేపూ కథల్లో విన్న, సినిమాల్లో చూసిన పౌరాణికగాథలు మనముందు ప్రత్యక్షమైనట్టుంటుంది. ఆ లోకంలో విహరిస్తున్నట్టనిపిస్తుంది.

ఆకట్టుకునే కట్టడాలు

కంబోడియా ప్రాచీన కట్టడాలకు నిలయం. ఆంకోర్ వాట్ అనేది ఒక ప్రాచీన ఆలయం. ఇది కంబోడియాలోని ఆంకోర్‌లో ఉంది. ఈశాన్య ఆసియాలో రెండు అతి ప్రాచీనమైన ఆలయాలు ఉన్నాయి. ఒకటి బర్మాలోని బాగన్. రెండోది కంబోడియాలోని ఆంకోర్. ఆలయం మధ్యలో ఉన్న ఐదు శిఖరాలు పర్వత శిఖరాలను తలపిస్తాయి. ఆలయం చుట్టూ గోడలు, వాటి చుట్టూ ఆలయాన్ని రక్షించేందుకు ఎత్తైన కోటగోడ ఉంటాయి. ఆలయం బయటి గోడలు, కొన్ని రహస్య నిర్మాణ భాగాలు తప్ప మిగతా అన్నిటినీ ఇసుకరాతితోనే నిర్మించారు. తామర మొగ్గల ఆకారంలో ఆలయ గోపురాలు, సందర్శకులు వెళ్లే మార్గాలను కలుపుతూ ప్రదర్శనశాలలు, ఎత్తైన ఆలయ శిఖరాలు మనల్ని ఎంతో ఆకర్షిస్తాయి. ఆలయ ప్రహరీ గోడ 1024 మీటర్ల పొడవు, 4.5 మీటర్ల ఎత్తుతో ఉంటుంది. దాని చుట్టూ 190 మీటర్ల వెడల్పుతో ఒక పెద్ద అగడ్త ఉంటుంది. ప్రధాన ద్వారం చెక్క వంతెనతో ఉంటుంది. అతి ముఖ్యమైన ప్రదేశాలలో గోపురాలు ఉంటాయి. ఆలయానికి పశ్చిమాన చాలా విశాలంగా ఉంటుంది. అక్కడ మూడు శిథిలమైన స్తంభాలు ఉంటాయి. దక్షిణాన గల శిఖరం కింద విష్ణువు విగ్రహం ఉంటుంది. దీనిని ఆలయం మధ్యలోని పవిత్ర మందిరంలో ఉంచారు. దీనిని 'తారీచ్' అంటారు. ఆలయానికి రెండు ద్వారాలు ఉంటాయి. వీటి గుండా పెద్ద పెద్ద జంతువులు సైతం వెళ్లగలవు. అందుకే వీటిని ఏనుగు ద్వారాలు అంటారు. వీటి మధ్య చాలా దూరం ఉంటుంది. మధ్య మధ్యలో శిఖరాలు, ప్రదర్శనశాలలు ఉంటాయి. శిఖర గోడలపై నాట్యం చేస్తున్న ఆకారాలు, జంతువులపై నాట్యం చేస్తున్న దేవుళ్లు, దేవతల రూపాలు చూపరులను ఇట్టే ఆకర్షిస్తాయి. పళ్లను చూపిస్తూ నాట్యం చేసే స్త్రీ ఆకారం ఎంతో అద్భుతంగా ఉంటుంది. వాయవ్య దిశగా చూసిన ఈ ఆలయం నగరాన్ని మొత్తం ఆక్రమించినట్టుగా ఉంటుంది. దీనికి ఉత్తరాన రాజ భవనం ఉంటుంది. 350 మీటర్ల మార్గం పశ్చిమాన ఉన్న

గోపురాన్ని కలుపుతుంది. ఈ మార్గంలో అక్కడక్కడా సింహాల శిల్పాలు మనల్ని పలకరిస్తాయి.

ఎంత ఎత్తో...

ఆలయ ద్వారాల వద్ద వున్న గ్రంథాలయాలు దీనికి సంబంధించిన చరిత్ర తెలుసుకునేందుకు వీలుగా ఉంటాయి. ఈ గ్రంథాలయాలకు ఆలయానికి మధ్య కొలనులు ఉంటాయి. ఈ కొలనులు ఈ మధ్య కాలంలో ఏర్పాటు చేసినవి. టెర్రస్ మీదనున్న ఆలయం నగరం కంటే ఎత్తులో ఉంటుంది. ఇది మూడు దీర్ఘ చతురస్రాకార ప్రాకారాలతో ఉంటుంది. ఇవి ఒకదానిని మించి మరొకటి ఎత్తులో ఉంటాయి. ఈ మూడింటిని బ్రహ్మ, చంద్రుడు, విష్ణులతో పోలుస్తారు. ఇక్కడ నాలుగు భవన ప్రాకారాలు ఉంటాయి. వీటి గోడలపై దేవతల రూపాలు విడివిడిగా, గుంపులు గుంపులుగా ఉంటాయి. లోపలి మ్యూజియమ్‌ను బాకన్ అంటారు. ఇది 60 మీటర్ల చతురస్రాకారంలో ఉంటుంది. దీని పైకప్పు అడుగుభాగాన పాము శరీరంతో, సింహం లేదా గద్ద తల ఉన్న ఆకారంతో వింత రూపాన్ని చెక్కారు. ఈ ప్రాకారాల గోడలపై మహాకావ్యాలైన రామాయణం, మహాభారత చిత్రాలను చెక్కారు. వాయవ్య దిశలో పశ్చిమ మూలన ఉన్న ప్రదర్శనశాలలో శ్రీలంక యుద్ధభూమి (రామాయణంలో రాముడు రావణుణ్ని ఓడించిన దృశ్యం), కురుక్షేత్ర యుద్ధభూమి (మహాభారతంలో కౌరవులు, పాండవుల సర్వనాశనం) చూడొచ్చు. దక్షిణ ప్రదర్శనశాలలో చారిత్రాత్మక దృశ్యమైన సూర్యవర్మ-2 రాజు ఊరేగింపు కళ్లకు కట్టినట్టుగా ఉంటుంది. తూర్పున వున్న మ్యూజియమ్‌లో దేవతలకు, రాక్షసులకు పాలసముద్రాన్ని వాసుకి సర్పంతో చిలకడాన్ని చూపిస్తున్న విష్ణువు... నిజంగా మనమా దృశ్యాన్ని చూస్తున్న భావన కలుగుతుంది. ఇవేకాక బాన మీద కృష్ణుని విజయం, హిందూ దేవతలకు, రాక్షసులకు మధ్య యుద్ధం వంటివి చూడొచ్చు.

ఎంతటి పనితనం!

ప్రస్తుతం ఈ కట్టడాన్ని నిర్మించాలంటే 300 సంవత్సరాలు పడుతుందని ఇంజనీర్ల అభిప్రాయం. కాని అప్పుడు మాత్రం దీన్ని 40 సంవత్సరాలలోనే నిర్మించారట. రథాలను లాగుతున్న వింత జంతువులు, ఏనుగుల వెంట వెళ్తున్న సైనికులు, నాట్యం చేస్తున్న అందమైన అమ్మాయిలు... ఇలా చెప్పుకుంటే పోతే ఇక మనకి సమయం కూడా తెలియదు. ఇంకా తెలుసుకోవాలనే అనిపిస్తుంది.

1986-1992 మధ్య కాలంలో ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ ఆలయానికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చింది. తర్వాత ఇది పెద్ద పర్యాటక ప్రదేశంగా మారింది. 2004, 2005 సంవత్సరాలలో 5,61,000, 6,77,000 మంది విదేశీ పర్యాటకులు ఈ ఆలయాన్ని సందర్శించారని ప్రభుత్వ అంచనా. ఆంకోర్ నిర్మాణం తర్వాత కిమర్ రాజులు వియత్నాం, చైనాల నుంచి బే ఆఫ్ బెంగాల్ వరకు చాలా సంవత్సరాలు పరిపాలించారు. ఇప్పటికీ చెక్కుచెదరని వందకు పైగా రాతి ఆలయాలను మనమిక్కడ చూడొచ్చు. ఈ ఆలయంలో 108 హిందూ, బౌద్ధ శిఖరాలు ఉన్నాయి.

ఆంకోర్ దేవాలయాన్ని 12వ శతాబ్దంలోని మొదటి అర్ధశతాబ్దంలో సూర్యవర్మ-2 రాజు కోసం నిర్మించారు. ఈ ఆలయ చిహ్నాన్ని 1863లో ఆ దేశ జాతీయ జెండాలో చేర్చారు. హిందువులకు, బౌద్ధులకు అతి ప్రాచీనమైన ఆధ్యాత్మిక ఆలయాలలో ఇది ముఖ్యమైంది. ఇది పర్యాటకులకు దేశంలో ప్రత్యేక ఆకర్షణగా ఉంది. ఇది కిమర్ కట్టడాలకు సాంప్రదాయక చిహ్నం. దక్షిణ భారత హిందువుల కట్టడాలకు అనుగుణంగా ఈ ఆలయాన్ని రెండు భాగాలుగా నిర్మించారు. ఒకటి ఆలయ పర్వతం. రెండో భాగానికి ఓ ప్రత్యేకత ఉంది. దీనిని పడమర దిక్కున నిర్మించారు. కంటికి ఇంపుగా, ఎంతో వైభవంగా ఉంటుందీ ఆలయ కట్టడం. ఆలయం గోడలపై రకరకాల దేవతలను అలంకరించినట్టుగా ఉంటుంది. ఆంకోర్‌కు నగరదేవాలయం అని పేరు పెట్టారు. సీమ్‌రీప్ నగరానికి 5.5 కిలోమీటర్ల దూరంలో బాఫౌన్ నగరం మధ్యలో ఉంది. ఈ ఆలయ నిర్మాణం పూర్తి కాకముందే సూర్యవర్మ-2 చనిపోయాడు. 27 సంవత్సరాల తర్వాత జయవర్మ-8 అనే రాజు ఆంకోర్ థోమ్‌ను రాజధానిగా చేసుకున్నాడు. తర్వాత ఆయన అల్లుడు శ్రీంద్రవర్మ రాజు అయ్యాడు. ఆయన అంతకు ముందు బౌద్ధ సన్యాసిగా ఉండడంతో దాన్ని బౌద్ధ ఆలయంగా మార్చారు. 1586లో ఆంటోనియో దా మగదలేనా అనే పోర్చుగీసు సన్యాసి దీనిని సందర్శించిన పశ్చిమ పర్యాటకుల్లో మొదటి వారు. ఇది ప్రపంచంలోనే అసాధరణమైన కట్టడం. ప్రపంచంలో ఇలాంటి భవనం మరెక్కడా కనపడదేమో. భారత్‌లోని తమిళనాడు, ఒరిస్సాలలోని కట్టడాల ప్రభావం ఈ ఆలయనిర్మాణంపైనా ఉంది.

★





ఇంత చేసినా అమ్మా...ఏదో భయం నన్ను ఎప్పుడూ వెంటాడుతూనే ఉండేది. పొరపాటున ఏదైనా సబ్జెక్టులో మార్కులు తగ్గుతాయేమో! నన్ను మెరిట్ సెక్షన్ నుంచి తీసుకెళ్లి డల్ సెక్షన్‌లో వేస్తారేమోనని ఒకటే వణికిపోయేదాన్ని. ఆ భయంతో నిద్ర కూడా సరిగా పట్టేది కాదు. తిండి కూడా సహించేది కాదు.

- కె.అంజన

కథ

ఇట్లు మీ ముద్దుల కూతురు

"ఒకటి... రెండు... మూడు..."

పాత పేపర్ల అబ్బి వరండాలో కూర్చుని తూకం వేస్తూ ఎన్ని కేజీలో లెక్కిస్తున్నాడు.

కాటా చప్పుడు, అతని నోటెంట వస్తున్న అంకెల శబ్దం తప్ప ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. శారద అక్కడే గుమ్మానికి ఆవల చతికిలబడి ఉంది. మనిషి అక్కడే వున్నా మనసు ఎక్కడో...! చూపు మాత్రం గోడకు వేళ్లాడుతున్న పల్లవి ఫొటో మీద ఉంది. ఫొటోకు వేసిన పూల దండ, నుదుటి మీద మెరుస్తున్న కుంకుమ బొట్టు... పల్లవి తమ మధ్య లేదన్న విషయాన్ని పొడిచిపొడిచి చెప్పినట్టనిపిస్తోందామెకు. ఆ విషయం గుర్తొచ్చిన ప్రతిసారీ కళ్లు జీవనదులై ప్రవహిస్తున్నాయి.

"తొందరపడ్డావే తల్లీ..." అని ఎన్నిసార్లు అనుకుందో లెక్కేలేదు. "నీకేం తక్కువ చేశామని మాకింత అన్యాయం చేశావు?" అని అనుకోని క్షణం లేదు.

"అమ్మగారూ... మొత్తం ముప్పై కేజీలు. ఇదిగోండి పైకం" అంటూ ఇవ్వబోయాడు చిత్తుకాగితాలబ్బాయి హుషారుగా.

పుస్తకాలన్నీ కొత్తవాటిలా పెళపెళలాడుతున్నాయి. సెకండ్‌హ్యాండ్ బుక్‌షాపులో అమ్ముకుంటే బోలెడు డబ్బులు చేతిలో పడతాయన్నది వాడి ఆశ. కానీ శారద అతగాడి మాట వినే స్థితిలో గానీ, డబ్బు తీసుకునే ధ్యాసలోగానీ లేదు.

పేపర్లబ్బి గట్టిగా పిలిచి మరీ డబ్బు గుమ్మం మీద ఉంచి గాలికి ఎగరకుండా తూకం వేసిన పుస్తకాల్లోంచి ఒకటి తీసి బరువు పెట్టి

"డబ్బు లెక్క చూస్కోండమ్మా వెళ్లాలి" అన్నాడు పెద్దగా. ఆ మాటతో ఈ లోకంలోకొచ్చిన శారదకు గుమ్మం మీద డబ్బులు, వాటి మీద పుస్తకం కనిపించాయి.

అది..అది... పల్లవి డైరీ... 2009 జనవరి ఫస్టురోజు గొడవచేసి మరీ ఆ డైరీ కొనిపించింది తన చేత.

"నీకు డైరీ ఎందుకు? రాసేవాళ్లకైతే ఒకటికి పది కొనిపెట్టొచ్చు. నీకెందుకు? దాని మీద పేరు రాసి అవతల పడేస్తావ్. అదేమన్నా అంటే... అలుగుతావ్. ఈసారి మాత్రం నేను కొనివ్వను" అని తనంటే... పల్లవి ఏమంది?

"అమ్మా! నాక్కూడా అన్నే ఫ్రాంక్లిన్ లాగా చక్కగా డైరీ రాయాలనే ఉంటుంది. కానీ టైమేదీ! ఎప్పుడూ ఎగ్జామ్స్... ప్రిపరేషన్... టెన్షన్... ఇదే సరిపోతుందికదా! ఈసారి మాత్రం తప్పకుండా డైరీ రాస్తానమ్మా. ప్రామిస్" అంటూ తన పంతం నెగ్గించుకుంది. ఏం లాభం? డైరీ అయితే ఉందిగానీ... తను లేకుండా పోయింది?" అనుకుంటూనే ఏదో గుర్తొచ్చినట్లు గబగబా డైరీ తీసి చూసింది.

జనవరి ఫస్టు తారీకున ఒక్కటంటే ఒక్క వాక్యం రాసింది "థ్యాంక్యూ అమ్మా" అని.

బహుశా డైరీ కొనిపెట్టినందుకే అలా రాసుకుందేమో అనుకుంటూ... ఒక్కో పేజీ తిప్పసాగింది... ఎక్కడా ఒక్క అక్షరం లేదు... అయినా ఆశ చావక ఓపిగ్గా కాగితాలు తిరగేస్తుండగా...

అక్టోబర్ 14 దగ్గరకొచ్చేసరికి శారద గుండె ఒక్క క్షణం ఆగినంతపనైంది.

పల్లవి అందరికీ శాశ్వతంగా దూరమైన రోజది.

ఆ రోజు డైరీ రాసింది. అదీ రెండున్నర పేజీలు. శారద కళ్లనిండా నీళ్లు... అక్షరాలు కనిపించకపోవడంతో... గబగబా కొంగుతో తుడుచుకుని చదవబోయింది. కానీ ఆమె వల్లకాలా! కన్నీళ్లు చిమ్ముతూనే ఉన్నాయి.

ఈలోగా భర్త రఘురామ్ రావడంతో ఒక్క ఉదుటున వెళ్లి డైరీ అతని చేతిలో పెట్టింది. పెద్ద పెట్టున ఏడుస్తూ...విషయం చెప్పబోయింది. కానీ గొంతు పెగలట్లేదు. చదవమని సైగ చేసింది.

అతనికీ విషయం ఏంటో అర్థంకాలేదుగానీ... పల్లవికి సంబంధించినదేదో బయటపడిందని మాత్రం తెలుస్తోంది.

పైకి ఏం మాట్లాడకపోయినా "పల్లవి డైరీ రాసుకుందా!" అన్న ఆశ్చర్యం ఆయన మొహంలో స్పష్టంగా కనిపించసాగింది. దు:ఖాన్ని దిగమింగుతూ బొంగురుగొంతుతో చదవడం మొదలెట్టాడు.

ప్రియమైన అమ్మా! నాన్నా!

ముందు మీరు నన్ను క్షమించండి.

ఇలాంటి లెటర్ రాయాల్సి వస్తుందని నేను కలలో కూడా అనుకోలేదు. కానీ రాయకపోతే! మీకు ఒక విషయం ఎప్పటికీ తెలీకుండా పోతుంది. అందుకే రాస్తున్నా.

చిన్నప్పటి నుంచీ నన్ను ఎంతో ప్రేమగా చూశారు. అడక్కుండానే అన్నీ ఇచ్చారు. బోలెడన్ని బట్టలు, బొమ్మలు, ఆటవస్తువులు, 'మంచి' స్కూలు, కాలేజీ... అన్నీ ... అన్నీ ఏర్పాటు చేశారు.

నా మూడోఏట స్కూల్లో చేరింది మొదలు ఇప్పటి వరకూ ప్రతి క్లాసులో నేనే ఫస్టు ర్యాంకు తెచ్చుకోవాలనుకున్నారు. సెవెన్త్‌లో ఫస్టుక్లాస్ రావాలని టార్గెట్ పెట్టారు. టెన్త్‌లో అయితే ఏకంగా 550కి పైగా మార్కులు రావాల్సిందేనన్నారు. మీరు కోరుకున్నట్లే అన్నీ సాధించా. ఇంటర్‌లోకొచ్చేసరికే మీ ఆశ దురాశ అయ్యిందేమోననిపించింది.

పక్కింటి పిల్లలు చేరారని నన్ను కూడా కార్పొరేట్ కాలేజీలో వేశారు. అప్పు చేసి మరీ ఫీజులు కట్టారు. అప్పటి నుంచి నా పరుగు స్పీడ్ పెంచాల్సివచ్చింది. మార్కుల కోసం...ర్యాంకులకోసం ఒకటే పరుగు. ..... వాటిని సాధించడం కోసం ఒక్క క్షణం కూడా వృథా కాకుండా ప్రైవేటు క్లాసులు, ట్యూషన్, కాలేజ్ క్లాసులు, సెల్ఫ్ స్టడీ...

అందుకోసం పరుగులు పెట్టీ పెట్టీ... నీ చిట్టితల్లి ఎంతగా అలిసిపోయిందో తెల్సా అమ్మా?

కాలేజీలో ప్రతిక్షణం పరీక్షే. ఎసైన్‌మెంట్ టెస్టు, మంత్లీ టెస్టులు, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, ఫైనల్ పరీక్షలు... ఇలా ఎన్ని పరీక్షలు రాశానో ఈ చేతుల్తో. అలా రాస్తూనే ర్యాంకుల వెంట పరుగెత్తే రోబో అయ్యాను.

ఇంత చేసినా అమ్మా...ఏదో భయం నన్ను ఎప్పుడూ వెంటాడుతూనే ఉండేది. పొరపాటున ఏదైనా సబ్జెక్టులో మార్కులు తగ్గుతాయేమో! నన్ను మెరిట్ సెక్షన్ నుంచి తీసుకెళ్లి డల్ సెక్షన్‌లో వేస్తారేమోనని వణికిపోయేదాన్ని. భయంతో నిద్ర కూడా సరిగా పట్టేది కాదు. తిండి కూడా సహించేది కాదు.

ఎప్పుడైనా నాకు ఆరోగ్యం బాగోలేకపోతే అమ్మ విపరీతంగా కంగారుపడేది. మామూలుగా అయితే అమ్మకు నామీద వున్న ప్రేమ చూసి నేనూ సంతోషించేదాన్ని. కానీ ఆమె కంగారంతా ... రోగం కారణంగా నేను మంచంలో పడుంటే మార్కులు తగ్గుతాయేమోనని. అంతేకానీ! నా గురించిన కంగారుకాదని తెల్సిన నా ఈ చిన్ని గుండె తట్టుకోలేకపోయేది. బాధతో మూలిగేది.

ఏదైతేనేం! ఊపిరి బిగబట్టి మరీ ... నా సర్వశక్తులు కూడదీసుకుని .... ఇంతగా పరుగు తీసినా... కష్టపడ్డా... నా మార్కులు ఎప్పుడూ మిమ్మల్ని సంతృప్తి పరిచేవి కావు. ఎప్పుడూ వాళ్లకి అన్ని మార్కులు ఎక్కువ వచ్చాయి. వీళ్లకు అన్ని మార్కులొచ్చాయి అని తోటివాళ్లతో పోల్చి చిన్నబుచ్చుతుండే వాళ్లు. అలా అన్నప్పుడు నా మనసు చివుక్కుమనేది తెల్సా నాన్నా! నన్ను నన్నుగా గుర్తించరెందుకని ఎన్ని తడవలు అనుకున్నానో!!

కానీ అమ్మా... నాన్నా... మీరిద్దరూ కోరుకున్నట్టు ఎంసెట్‌లో ర్యాంకు మాత్రం సంపాదించలేకపోయాను చూడండి! అందుకు నన్ను క్షమించండి. అయితే అప్పుడు జరిగిన సంఘటన ఒకటి నన్ను ఎంతో బాధపెట్టింది. పక్కింట్లో ఉండే సుజాతకు ఎంసెట్ ర్యాంకు వచ్చినందుకు, నాకు ర్యాంకు రానందుకు మీరిద్దరూ ఎంతో అవమానంగా భావించారు. వారం రోజుల పాటు ఇద్దరి ఫోన్లు స్విచాఫ్

పసిదాని మనసు తెలుసుకోలేకపోయినందుకు, ఆటల్ని, పాటల్ని, కథల్ని, రంగుల్ని, ప్రకృతిని తన జీవితం నుంచి బలవంతంగా లాగేసినందుకు వారి గుండె విలవిల్లాడిపోయింది. ఎంసెట్ మాయలో పడి ఎంత పెద్ద తప్పు చేశామో తెలిసొచ్చింది. కానీ ఏం లాభం? అప్పటికే జరగాల్సిన ఆలస్యం జరిగిపోయింది. బంగారం లాంటి బిడ్డను కోల్పోయారప్పటికే!

చేసుకున్నారు. బయటికెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయారు. ఎక్కడ ఎవరు నా ర్యాంకు గురించి అడుగుతారో, ర్యాంకు రాలేదంటే ఎక్కడ పరువు పోతుందోనని అలా చేశారు.

అమ్మా... నాన్నా... నేను అసలు ఇంజనీరింగే ఎందుకు చదవాలి? మీరిద్దరూ ఇంజనీర్లు కాదే. కానీ మీరు ఉద్యోగాలు చేసుకుంటూ నన్ను, తమ్ముణ్ణి మంచి స్కూల్లో, కాలేజీలో వేశారుగా. మమ్మల్ని ప్రేమగా చూసుకుంటున్నారుగా. మరి నేను మాత్రం అదే ఎందుకు చదవాలి? నాకర్థమే కాలా!

కానీ అమ్మా.. ఇంట్లో, కాలేజీలో మీరు ఏర్పాటు చేసిన లెక్చరర్లు... క్షణం కూడా వృధా అవడాన్ని సహించలేకపోయేవారు చూడండి. అది నన్ను ఎంతగానో బాధపెట్టింది. తెల్లారుజామున నాలుగుగంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకూ పుస్తకాలే పుస్తకాలు. పాఠాలే పాఠాలు... కళ్లు మూసుకుపోతున్నా, మండుతున్నా బలవంతాన బట్టీపట్టేదాన్ని. అరమార్కు తగ్గినా... ఎందుకు తగ్గిందని కాలేజీకి మీరు ఫోన్ చేసి మరీ నిలేయడం, వాళ్లు నన్ను పిల్చి చీవాట్లు పెట్టడం...

ఈ ర్యాంకుల పరుగులో నేను అలిసిపోయానమ్మా... ఇక నావల్ల కాదు. ఈ పరుగు తీయడం నావల్ల కానే కాదు.

మీరు ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఏర్పాటు చేసినా... ఎందుకో నాకు పరుగు తీయడానికి మనసు రావట్లా... ఏదో కోల్పోతున్నానని బాధ నన్ను వెంటాడుతోంది.

మీరు నా వయసులో ఎలా ఉన్నారో గుర్తు తెచ్చుకోండి! అలా నేనున్నానేమో ఒక్కసారి ఆలోచించండి? నాకు పెయింటింగ్ వేయడమంటే ఎంతిష్టమో! రంగులు కలిపి బ్రష్షుతో తెల్ల కాగితం మీద అద్దుతుంటే ఎంత సంతోషంగా ఉంటుందో. నా మనసులోని ఊహకు రూపం ఇస్తుంటే ఎంత ఆనందంగా ఉంటుందో కదా. కానీ ఆ అవకాశమేదీ? నాకు క్యారమ్స్ ఆడడమంటే ఎంతిష్టమో? క్యారమ్‌బోర్డు బయటికి తీసి ఎన్ని సంవత్సరాలైందో? దుమ్ము పట్టి అటకమీద పడుంది. అంతెందుకు ఒక్కరోజైనా అందరం కలిసి పార్కుకో... సినిమాకో వెళ్లిన సందర్భాలు లేనే లేవు కదా.

"ఎందుకు టైమ్ వేస్టు. ఆ సమయంలో హాయిగా రెండు చాప్టర్లు రివైజ్ చేసుకోవచ్చు" అనేవాళ్లు మీరు.

ఎప్పుడూ జైల్లో ఖైదీలా వుండడమే. కాలేజీలో అయితే క్లాస్ రూములో, ఇంట్లో అయితే స్టడీరూములో పాఠాలు బట్టీ పట్టీ..పట్టీ నా పనైపోయిందమ్మా...

ఫ్రెండ్స్, బంధువులు వచ్చినా నా గదిలోకి రానీయరు. పరీక్షలప్పుడైతే చుట్టాలెవరూ ఇంట్లోకి అడుగుపెట్టడానికే లేదు. ఆఖరికి అమ్మమ్మ, నానమ్మలు కూడా పరాయివాళ్లైపోయారు. పట్టుమని పది నిమిషాలు కూర్చుని కథల పుస్తకం చదవడానికి లేదు. కంటినిండా నిద్రపోవడానికి లేదు. ఆదివారం కూడా కాలేజీకెళ్లాల్సిందే.

ఈ పరీక్షలు, ర్యాంకులు, పరుగులు, భయాలు, తిట్లు, బెదిరింపులు... ఇవేవీ లేని చోటుకి వెళ్లిపోవాలనుందమ్మా. ఈ ప్రపంచంలో అలాంటి ప్రదేశం ఉన్నట్లు నాకైతే తెలీదు.

కానీ నాన్నా! కనీసం తమ్ముడినైనా ర్యాంకులు, ఎంసెట్ల పరుగు పందెంలోకి తొయ్యకండి. వాడి ఇష్టాయిష్టాలేంటో కనుక్కొనిమరీ చదివించండి.

నేను ఇంజనీర్ కావాలని మీరు ఎంతగానో కోరుకున్నారు. మీ కోరిక తీర్చలేనందుకు నన్ను క్షమిస్తారు కదూ...

బహుశా ఈ ఉత్తరం మీ కంటపడేప్పటికి నేను ఈ లోకంలో ఉండనేమో! నాకు డైరీ రాసే సమయం లేక రాయను కాబట్టి ఈ డైరీని మీరు చూస్తారో చూడరో! చూస్తే మాత్రం పిల్లల్ని చదువు గురించి ఇంతలా రాచి రంపాన పెట్టొద్దని.. వారి ఇష్టాయిష్టాలకు-ప్రతిభకు విలువ ఇవ్వమని... మరో పదిమంది తల్లిదండ్రులకు చెప్పండి చాలు. వాళ్లను మరో పదిమందికి చెప్పమనండి.

ఇదే నా చివరి కోరిక. తీరుస్తారు కదూ...

ఇట్లు
మీ ముద్దుల కూతురు
పల్లవి

ఉత్తరం చదువుతున్నంతసేపూ శారద, రాఘురామ్ కళ్లు వర్షిస్తూనే ఉన్నాయి. చూస్తుండగానే ర్యాంకుల సాలెగూడులో పడి పల్లవి ప్రాణాలు కోల్పోవడం వారిని కలచివేసింది.

పసిదాని మనసు తెలుసుకోలేకపోయినందుకు, ఆటల్ని, పాటల్ని, కథల్ని, రంగుల్ని, ప్రకృతిని తన జీవితం నుంచి బలవంతంగా లాగేసినందుకు వారి గుండె విలవిల్లాడిపోయింది. ఎంసెట్ మాయలో పడి ఎంత పెద్ద తప్పు చేశామో తెలిసొచ్చింది. కానీ ఏం లాభం? అప్పటికే జరగాల్సిన ఆలస్యం జరిగిపోయింది. బంగారం లాంటి బిడ్డను కోల్పోయారప్పటికే!

ఈ తప్పు మరెవరూ చేయకూడదంటే ఏంచేయాలో ఒక్కక్షణం అర్థం కాలా! ఎలాగైనా తమ చిట్టి తల్లి చివరి కోరికను తీర్చాలనుకున్నారు. చాలాసేపు అలా కూర్చుని అదే ఆలోచనలో ఉండిపోయారు.

అకస్మాత్తుగా రఘురామ్ మనసులో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే కళ్లు తుడుచుకుని టీవీ ఛానెళ్లకు ఫోన్ చేసే పనిలో పడిపోయాడు. ★

నవ్వుల్ - పువ్వుల్

ఫోన్-ఇస్త్రీపెట్టె

(రెండు చెవులు ఎర్రగా ఉన్న పేషెంట్ డాక్టర్ దగ్గరకు వెళ్ళాడు)



డాక్టర్ : నీ చెవులకు ఏమైంది?

పేషెంటు: నేను బట్టలు ఇస్త్రీ చేస్తుండగా ఫోను మోగింది. నేను ఫోను ఎత్తటానికి బదులుగా ఇస్త్రీ పెట్టె ఎత్తి నా చెవులకు అంటించుకున్నాను.

డాక్టర్ : అయితే నీ రెండో చెవికి ఏమైంది?

పేషెంటు : ఆ వెధవ నాకు మళ్ళీ ఫోను చేశాడు.

ఎక్కడ దాచాలి?

భార్య : చూడండి ఇంట్లో డబ్బులు ఎక్కడ పెట్టినా మనవాడు తీసేస్తున్నాడు. ఏం చేయాలో అర్థంకావటం లేదు.

భర్త : నీవు డబ్బును వాడి పాఠ్యపుస్తకాల్లో పెడితే బాగుటుంది. వాడు వాటిని ఎప్పుడూ అంటుకోడుగా.

అంత తక్కువా?

తండ్రి: అన్నిట్లో ఇన్ని తక్కువ మార్కులు తెచ్చుకోవటానికి నీకు సిగ్గుగా లేదా? ఎందులోనూ నీకు 25కు మించి మార్కులు రాలేదు. అదే నేను నీ వయస్సులో ఉన్నపుడు నాకు ప్రతి సబ్జెక్టుల్లోనూ ఎప్పుడూ 60 దాకా మార్కులు వచ్చేవి.

కొడుకు : నాన్నా.. ఇది నీ ప్రొగ్రెస్ రిపోర్టే. బీరువా సర్దుతుంటే నాకు కనిపించింది.

ఎంగేజ్

శ్రీను : నిన్న సాయంత్రం నాకు ఫోను ఎందుకు చేయలేదు?

వాసు : చాలాసార్లు చేశా కానీ నీఫోను ఎంగేజ్‌లో ఉంది. ఏం చేయను?

శ్రీను : అసంభవం. నీ ఫోను కోసం రిసీవర్‌ను నా చెవి దగ్గరే పెట్టుకొని సాయంత్రం మొత్తం అలాగే కూర్చుని ఉన్నాను.

పునర్జన్మ

ఆఫీసర్ : నేను పునర్జన్మలు ఉన్నాయని పూర్తిగా నమ్ముతాను.

క్లర్క్ : అలాగైతే నాకు ఎద్దైనా రుజువు చూపగలరా సార్?

ఆఫీసర్ : తప్పకుండా.. మీ తాతగారు చనిపోయారని చెప్పి గతవారం సెలవు తీసుకున్నావే..ఆయన రిసెప్షన్‌లో నీ కోసం ఎదురు చూస్తున్నారు.

జాలి

పోలీసు : రోజూ తప్పతాగే గాడిదల మీద ఎవడికీ జాలెయ్యదు. తెలిసిందా?

తాగుబోతు : రోజూ తప్పతాగే గాడిదలకి ఇంకొకడి జాలి అక్కర్లేదు. బోధపడిందా?

టైమ్ వేస్ట్



కవి భార్య : మా ఆయన రామాయణాన్ని మళ్ళీ రాస్తున్నాడు.

పక్కింటావిడ : కొనుక్కుంటే పోదటమ్మా.. మళ్ళీ రాయటం దేనికి? టైమ్ వేస్టూ...

నిర్దోషి-నగలమూట

న్యాయమూర్తి : నిందితుడు నిర్దోషి అని జూరీ అభిప్రాయపడింది

ముద్దాయి : అంటే...

న్యాయమూర్తి : నువ్వు దొంగవి కావట. నిన్ను విడుదల చేస్తున్నాను

ముద్దాయి : అంటే ఆ నగలమూట ఇవ్వక్కర్లేదా?

- లక్ష్మీనారాయణ



క్యాబేజీ దాల్

కావలసిన పదార్థాలు

క్యాబేజీ తరిగినది - 2 కప్పులు
మసూర్ దాల్ లేదా కందిపప్పు - 1కప్పు
పచ్చిమిర్చి - 2
ఎండుమిర్చి - 2
చింతపండు - చిన్న నిమ్మకాయంత
కరివేపాకు - 2 రెమ్మలు
వెల్లుల్లి - 3 రెబ్బలు
జీలకర్ర - 1 స్పూన్
పసుపు - 1 స్పూన్
ఉప్పు - తగినంత
కారం - తగినంత
నూనె - 3 టీస్పూన్లు
తాలింపు గింజలు -2 టీస్పూన్లు

తయారు చేసే విధానం

కడిగిన కందిపప్పు, క్యాబేజీని కుక్కర్‌లో వేసి ఉడకబెట్టుకోవాలి. తర్వాత అందులో పసుపు, చింతపండు వేసి మెత్తగా మెదిపి ఉప్పు, కారం వేయాలి. బాండీలో నూనె వేసి కాగాక ఎండుమిర్చి, వెల్లుల్లిముక్కలు, జీలకర్ర, పోపు దినుసులు, కరివేపాకు వేసి వేపుకోవాలి. దీన్ని మెదిపిన పప్పులో వేసి బాగా కలిపి పైన కొత్తిమీర చల్లుకుంటే చాలా బావుంటుంది.

సోయా హర్యాళి

కావలసిన పదార్థాలు

పాలకూర - 3 కట్టలు
సోయా గుళికలు - 1కప్పు
పాలు - 1 కప్పు
టమాటా గుజ్జు- అరకప్పు
కారం - 1 టీస్పూన్
గరం మసాలా - 1 టీస్పూన్
నూనె - 4 టీస్పూన్లు
నిమ్మరసం - 1 టీస్పూన్
ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం

సోయా గుళికలను వేడినీటిలో కడిగి, వేడిపాలలో వేసి నానబెట్టాలి. పాలకూర కడిగి తరిగి పెట్టుకోవాలి. బాండీలో నూనె వేసి కాగాక తాలింపు వేసుకుని అందులో టమాటా గుజ్జు వేసి ఉడికించాలి. అందులో తరిగిన పాలకూర, ఉప్పు, కారం, నానబెట్టిన సోయా గుళికలు వేసి కొంచెం వేగనివ్వాలి. తర్వాత గరం మసాలా వేసి 5 నిమిషాలు సన్నని సెగమీద ఉడికించాలి. కూర చిక్కబడ్డాక దింపుకుని నిమ్మరసం పిండుకోవాలి.



గోంగూర కూర

కావలసిన పదార్థాలు

గోంగూర తరిగినది - 1 కప్పు
ఉల్లిపాయలు - 2
కరివేపాకు - 2 రెమ్మలు
పచ్చిమిర్చి - 2
ఎండుమిర్చి - 2
ఉప్పు - తగినంత
కారం - 1టీస్పూన్
పసుపు - కొంచెం
నూనె - 4 టీస్పూన్లు
పోపు దినుసులు - 1 స్పూన్

తయారుచేసే విధానం

బాండీలో నూనె వేసి ఎండుమిర్చి, పోపుదినుసులు వేసి అవి వేగాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించుకోవాలి. తర్వాత తరిగి పెట్టుకున్న గోంగూర కూడా వేసి పసుపు, ఉప్పు, కారం వేసి కలిపి బాగా మగ్గాక దించుకోవాలి.

గ్రీన్ రసం

కావలసిన పదార్థాలు

చుక్కకూర - 1 కట్ట
పాలకూర - 1 కట్ట
క్యారెట్ - 1
బీట్‌రూట్ -1
కందిపప్పు - 2 టేబుల్ స్పూన్లు
టమాటాలు - 4
చింతపండు - గోలీకాయంత
పచ్చిమిర్చి - 2
ఎండుమిర్చి - 2
కరివేపాకు - 2 రెమ్మలు
దనియాలపొడి - 2 టీస్పూన్లు
జీలకర్ర - 2 టీస్పూన్లు

తయారుచేసే విధానం

ఆకు కూరలను కడిగి కొంచెం పెద్ద సైజులో తరిగి పెట్టుకోవాలి. కందిపప్పు, బీట్‌రూట్, క్యారెట్ ముక్కలు, టమాటాలతో పాటు ఆకుకూర కూడా కుక్కర్‌లో వేసి కొద్దిగా నీళ్లు పోసి 3 విజిల్స్ వచ్చేవరకు వుంచాలి. వాటిని చల్లారిన తర్వాత మెత్తగా మెదుపుకోవాలి. చింతపండు రసం తీసి పెట్టుకోవాలి. బాండీలో నూనె వేసి కాగాక అందులో ఎండుమిర్చి, వెల్లుల్లి ముక్కలు, తాలింపు గింజలు వేయించాలి. తర్వాత కరివేపాకు కూడా వేసి చింతపండు రసం, ఉప్పు, మెత్తగా మెదుపుకున్న ఆకుకూరలు కూడా అందులో వేసి కొద్దిగా నీళ్లు పోసి ఐదు నిమిషాలు కాగనివ్వాలి. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది.



కొత్త పుస్తకాలు

పాజిటివ్ ఆలోచన కల్గించే పుస్తకం

'నవ్వులు, పువ్వులు, పిల్లలు లేని స్త్రీని ఊహించలేను' అంటాడో కవి. కానీ ఆ మూడింటినీ వారి నుండి కొల్లగొట్టే ఆధిపత్య ధోరణుల పురుషాధిక్య సమాజంలో ఇంకా కొనసాగుతూనే వుంది. ఇవాళ కాలం మారింది. అంటే అది "డబ్బు అధికారబలం ఉంటే లింగభేదం లేకుండా మనుషులంతా ఒకేలా ప్రవర్తిస్తారని గ్రహించాలి" అన్నట్లుగానే మారింది. అయినా " ఈరోజుల్లో కూడా స్త్రీ అనేకరకాల దోపిడీకి గురవుతూనే వుంది. ఎక్కువశాతం వివక్షతకు గురవుతున్నది మహిళలే అన్నది వాస్తవం" ఒకప్పుడు మాతృస్వామ్యం వుండేదంటారు. ఇప్పుడు పితృస్వామ్యం. లింగ వివక్షత లేకుండా మనిషి మనిషిగా మానవీయుగా జీవించ గలగాలి. అదీ కావల్సింది. దేవరాజు మహారాజు వెలువరించిన 'స్త్రీ దరహాసం దోచిన ఇతిహాసం'లో ఎందరో భారతీయ మహిళా సామాజిక కార్యకర్తల ఆత్మకథల్లోని వేదనలు, వివిధ రంగాల స్త్రీ మనోవేదనలకు అద్దం పడుతూ వెలువడిన వారి రచనలు సారాంశాలు సమీకరించబడ్డాయి. ముప్పైఎనిమిదిమంది స్త్రీల ఆత్మకథల్లోంచి, సృజనాత్మ రచనల్లోంచి అక్కడక్కడా కొన్నిభాగాలు ఈ రచనల్లో ప్రతిఫలింపచేసారు. ఈ పుస్తకానికి మహారాజు రాసిన 'భూమిక' ముందుగా అభినందిచదగింది. మాతృస్వామ్య వ్యవస్థ కాలం నుండి ఈ 21వ శాతాబ్దం వరకూ స్త్రీజీవిత ప్రయాణాన్ని దేవరాజు ఇంత క్లుప్తంగానూ, గాఢంగానూ విశ్లేషించి ఆలోచనాత్మకం చేయగలగడం ఎంతయినా ప్రశంసనీయం. నేటి నగరీకరణ ధోరణుల గురించి ప్రస్తావిస్తూ "నగరాల్లో మరొక దుర్మార్గం జరుగుతోంది. స్త్రీపురుష స్వేచ్ఛ కట్టలు తెంచుకుంటోంది. వివాహబంధం లేకుండానే స్త్రీ పురుషులు కలసివుండడాలు ఒక్కోచోట వివాహేతర సంబంధాలు చలామణి అవుతున్నాయి. వివాహసంబంధాలు విఛ్ఛిన్నమైన వారిలో కొందరు స్త్రీవాద రచనలు చేయడానికి పూనుకున్నారు. పురుషద్వేషాన్ని వెళ్ళగక్కారు. స్త్రీలు తమ అవయవాల చుట్టే రచనలు చేశారు. కొత్తకోణంలో కొత్తవిషయాలు చెబుతున్నారని కొంతమంది సమీక్షకులు చొంగలు కార్చుకున్నారు. ఘాటుగా విమర్శించిన వారుకూడా లేకపోలేదు. జీవశాస్త్ర సంబంధమైన అంశాలు, ప్రకృతికి సంబంధించిన విషయాలు, చారిత్రక సామాజిక విషయాలు పూర్తిగా అవగాహన చేసుకోకుండానే రచనలు చేసిన కొంతమంది స్త్రీవాద రచయిత్రుల మనోభావాల్ని సానుభూతితో అర్థం చేసుకుంటూ వారి ఆలోచనల్ని సరిదిద్దాల్సిన అవసరం వుంది" అంటాడు దేవరాజు మహారాజు. స్త్రీల గురించి ఒక హేతుబద్ధమైన, సజావైన ఆలోచనా సరళిణిని ఏర్పరచి పెంపొందించడానికి, ఇందులో దేవరాజు ఎన్నుకుని వివరించిన ముప్పైఎనిమిది మంది స్త్రీలకూ వారి జీవితపార్శ్వాలకూ చెందిన అంశాలు ఉపయుక్తంగానే వున్నాయి. తను ఎక్కడో విదేశాలవైపు స్త్రీ మహోన్నతుల గురించి దృష్టి సారించలేదు. భారతీయ సమాజంలోనే బెంగాలీ, మారాఠీ, ఉర్దూ పంజాబీ, గుజరాతీ, సింధీ మొదలైన భాషా సమాజాల స్త్రీల గురించే తీసుకున్నాడు. మరాఠీ స్త్రీలు పన్నెండు మంది, బెంగాలీలు ఏడు, ఉర్దూ అయిదు, తెలుగు ఇంగ్లీషు నుంచి ముగ్గురు ముగ్గురు, పంజాబీ కన్నడాల నుండి ఇద్దరిద్దరు, తమిళం, గుజరాతీల నుండి ఒక్కొక్కరు గురించి ఈ గ్రంథంలో తొలితరం భారతీయ స్త్రీవాదుల జీవిత కథలుగా వీటిని సంతరించాడు. బండారు అచ్చమాంబ, తల్లాప్రగడ విశ్వ సుందరమ్మ, ఇల్లిందల సరస్వతీదేవి గార్ల గురించి దేవరాజు ఇందులో వివరించారు. ఇంగ్లీషులో భార్యను బెటర్ హాఫ్ అని చెప్పుకోవటం వుంది. అసలు సమాజంలోనే బెటర్ హాఫ్స్ (సమున్నత భాగస్వాములు) మహిళలని తెలుగు మహిళ బండారు అచ్చమాంబ ఏనాడో ప్రకటించారు. ఖగోళశాస్త్రవేత్త మిహిరుడి భార్య 'ఖన' జీవితాన్ని వెలుగులోకి తెచ్చింది ఆమెయేనంటారు. రససుందరీదేవి, సావిత్రీబాయిఫూలే, ముక్తాబాయ్, పండిట్ రమాబాయ్, సరస్వతి, వినోదినిదాసి, నిరుపమాదేవి, ఇందిర, హీరా నందాని, మీనాకుమారి, శోభాడే మొదలైన స్త్రీల జీవితాల్లోని స్ఫూర్తిదాయక కోణాలను ఇందులో ఆవిష్కరించారు. 'స్త్రీ దరహాసం దోచిన ఇతిహాసం రూపురేఖలు' ఇవి అందిస్తాయని రచయిత ఈ గ్రాంథానికి ఈ పేరుంచారుగానీ, స్త్రీవాదం గురించి ఒక పాజిటివ్ ఆలోచనా సరళిని అభివృద్ధిపరిచే స్ఫూర్తిదాయక గ్రంథం ఇది.

- సుధామ



స్త్రీ దరహాసం దోచిన ఇతిహాసం
(తొలితరం స్త్రీవాదుల జీవిత కథలు)
డా॥ దేవరాజు మహారాజు,
వెల: 150 రూ/-, పేజీలు : 160,
జీవన ప్రచురణలు జి.4,
లహరి ఎస్టేట్స్ కృషి నిలయం,
కృష్ణవేణి నగర్ 40-241/2,
మౌలాలి, హైదరబాద్.

కంపెనీ కోరల్లో వ్యవసాయం

"కంపెనీ కోరల్లో వ్యవసాయం" పుస్తకాన్ని ఎఐకెఎమ్మెస్ ప్రచురించింది. ఇటీవల ప్రభుత్వం 'కొత్తగా సహకార వ్యవసాయం" పేరుతో గ్రామాన్ని యూనిట్‌గా చేసి కంపెనీ వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తోంది. పేద, మధ్యతరగతి రైతులకు గ్రామాల్లో భూమి మీదున్న హక్కులను కాజేసే ప్రయత్నాన్ని ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి కుట్ర పన్నుతోందంటూ...వాటిని బహిర్గత పరుచుతూ, పి టాన్యా, కెఆర్ చౌదరి, కెచ్చుల రంగయ్య, చిట్టిపాటి వెంకటేశ్వర్లు రాసిన వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. దీనికి గాదె దివాకర్ ముందు మాట రాశారు.

కంపెనీ కోరల్లో వ్యవసాయం
అఖిల భారత రైతు-కూలీ సంఘం
వెల: 25/-
పేజీలు: 40
ప్రతులు దొరుకు స్థలం:
ప్రజాపంథా, సహచర, దిశ,
నవోదయ,
మైత్రి పుస్తకాలయాలు.



వ్యర్థాలే...

మామూలు కంటికి వ్యర్థాలుగా కనిపించేవే కళాకారునికి ముడిసరుకుగా కనిపిస్తాయి. వాటితో కళాఖండాలనే సృజించేస్తారు. అందుకు నిలువెత్తు నిదర్శనాలే మనముందున్న అద్భుతాలు. బెర్నార్డ్ ప్రాస్ మానస పుత్రికలివి. ఇతను రూపొందించిన అద్భుత చిత్రాల ముందు నిలబడినప్పుడు ఒకపట్టాన మనకు ఏమీ అర్థంకాదు. పైగా పనికిరాని వస్తువులను కుప్పగా పోసినట్టనిపిస్తుంది. చూడగా చూడగా వాటిలోంచి ఓ రూపం దర్శనమిస్తుంది. అప్పుడు ప్రేక్షకుడి మనసులో కలిగే ఆశ్చర్యానందం అంతా ఇంతా కాదు. మనకు కూడా అదే అనుభూతి కలుగుతుంది వీటిని పరిశీలనగా చూస్తే...

మరి ఆలస్యం ఎందుకు!





పిల్లుల పోరు

- సాహిల్.కె

అదో పెద్ద అడవి. అందులో రెండు పిల్లులుండేవి. అవి ఎప్పుడూ పోట్లాడుకునేవి. ఒకటి అవునంటే మరొకటి వెంటనే కాదనేది. అలా పోట్లాడుకోకూడదని అమ్మానాన్నలు ఎన్నిమార్లు చెప్పినా వినేవికావు. వాటి మధ్య సయోధ్య కుదర్చడం తమ వల్ల కాదని తెలుసుకుని పిల్లుల అమ్మానాన్నలు ఆ ప్రయత్నమే మానేస్తాయి. తర్వాత కొద్దికాలానికి తల్లి పిల్లి, ఆ తర్వాత తండ్రి పిల్లి చనిపోతాయి. దాంతో రెండు పిల్లి పిల్లలు ఒంటరివవుతాయి. అమ్మానాన్నలు కట్టిన ఇల్లుకూడా పాడైపోయి కూలిపోతుంది. తల దాచుకోవడానికి వున్న నీడ కూడా పోతుంది. దాంతో పిల్లులు రెండూ పోట్లాటలు మర్చిపోయి ఎలాగో కలిసి ఇల్లు కట్టుకోవాలనుకుంటాయి. అనుకోవడమే తరువాయి మొదలెడతాయి. ఇల్లు కట్టినంతకాలం ఎంతో సఖ్యతగా వుంటాయి. తర్వాత మళ్లీ తగాదా మొదలు.

"ఇంటికోసం నేను ఎక్కువగా కష్టపడ్డాను" అని ఒక పిల్లి అంటే...

"కాదు! నీవు బలహీనురాలివి. నీకంటే నేనే ఎక్కువ కష్టపడ్డాను" అని రెండవది. చాలాసేపు అలా పోట్లాడుకున్నాక అలసిపోయినట్టు కూర్చుంటాయి. కాసేపటికే

"ముందు కొత్త ఇంట్లోకి నేను అడుగుపెడతాను" అంటే

"కాదు! నాకేం తక్కువ. నేనే ముందు అడుగు పెడతాను" అని మళ్లీ పోట్లాట మొదలెడతాయి. ఆ విషయంలో మాత్రం పట్టు పట్టి కూర్చుంటాయి.

చివరికి ఒక నక్క దగ్గరకెళ్లి తమ తగువు తీర్చమని కోరతాయి.

నక్కకు అసలే కడుపుమంటగా వుంది. ఎందుకంటే ఎప్పుడూ పిల్లులు కొట్టుకుంటుంటే చూసి సంతోషిస్తుండేది. అలాంటిది అవి రెండూ కలిసి ఒకమాట మీద నిలబడి ఇల్లు కట్టుకోవడం దానికి అస్సలు నచ్చదు. అందుకే ఎలాగైనా దాన్ని నాశనం చేయాలనుకుంటుంది. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకుంటుంది.

కానీ పైకి మాత్రం "దానిదేముంది మిత్రులారా! మీ సమస్యను పరిష్కరించడం చాలా సులభం. చిటికెలో అయిపోతుంది" అంటుంది.

"ఎలా?" అంటాయి పిల్లులు రెండూ ముక్తకంఠంతో...

"ఇదిగో ఇలా..." అంటూ అగ్గిపుల్ల వెలిగించి ఇంటికి నిప్పు పెడుతుంది. పిల్లులు రెండూ ఎంతో కష్టపడి కట్టుకున్న ఇల్లు కాస్తా కాలి బూడిదైపోవడంతో అవి రెండూ మళ్లీ రోడ్డున పడతాయి. మరి తల దాచుకోవడానికి ఇల్లు లేకపోతే అంతేగా!

• • •

కొద్దిరోజుల తర్వాత రెండు పిల్లులకు ఒక రొట్టె దొరుకుతుంది. పంచుకు తినే దగ్గర మళ్లీ గొడవ మొదలౌతుంది.

"వావ్! రొట్టె తాజాగా వుంది. మంచి వాసన వస్తోంది. ఇద్దరం సగం సగం చేసుకుని తిందాం" అంటుంది ఒక పిల్లి.

"వారెవా! ఏం మాట్లాడుతున్నావ్? ఇద్దరికీ సగం సగం ఎలా వస్తుంది? నేను పెద్దది తీసుకుంటాను" అనడంతో మళ్లీ తగాదా మొదలౌతుంది.

"ఆ...నేను చిన్న రొట్టె ముక్క ఎందుకు తీసుకుంటాను. కుదరదు" అంటుంది రోషంగా మరో పిల్లి.

ఈ రెండు పిల్లి పిల్లలూ రొట్టె ముక్కను చేతిలో పెట్టుకుని కొట్లాడుకోవడం చూసిన కోతికి ఓ ఆలోచన వస్తుంది. ఎలాగోలా ఆ రొట్టె ముక్కను తన సొంతం చేసుకోవాలనుకుంటుంది.

"ఓ పిల్లిపిల్లల్లారా! రొట్టెముక్కను చెరిసగం చేస్తాను. ఎందుకలా కొట్లాడుకుంటారు? ఇలా రండి " అంటుంది ప్రేమగా.

దాని మాట నమ్మిన పిల్లి పిల్లలు రెండూ తన రొట్టెను కోతి చేతిలో పెడతాయి. కోతి దాన్ని తీసుకొని రెండు భాగాలు చేస్తుంది. ఒకటి పెద్దగా, మరొకటి చిన్నగా వుందంటూ... ఒకసారి ఆ ముక్క... ఒకసారి ఈ ముక్క తుంచుకుని తింటూ... పూర్తి చేసేస్తుంది. పాపం పిల్లులు అదంతా చూస్తూ... గుటకలు మింగుతూ వుంటాయి. చివరికి కోతి రొట్టె మొత్తం తినేస్తుంది. అప్పుడు చూడాలి పిల్లుల మొహాలు. జాలేస్తుంది.

కోతి మాత్రం "అదర్రా సంగతి! మీరిక కొట్టుకోవాల్సిన పనేలేదు. వెళ్లి హాయిగా మరో రొట్టె సంపాదించుకోండి" అంటుంది.

దాంతో పిల్లులు రెండూ ఒకదాని మొహం ఒకటి చూసుకుంటూ

"చూశావా! మనిద్దరం కొట్టుకోవడం వల్ల కోతి లాభపడింది. మనం నష్టపోయాం. అందుకే ఇంక ఎప్పుడూ కొట్టుకోవద్దు" అంటాయి ఒకేసారి.

ఇహ అప్పటినుంచి పిల్లులు చీటికీ మాటికీ కొట్టుకోవడం మానేసి సఖ్యతగా వుండసాగాయి.